


శనివారం ఉష్ణోగ్రతలు | గరిష్ఠం : 36.5°C | కనిష్ఠం : 22.0°C



రంజాన్ వేళలు
ఇఫ్తార్ : ఆదివారం సా : 6.33 గం..
సహర్ : సోమవారం ఉ : 4.54 గం..

డోర్నకల్ పోలీస్‌స్టేషన్



అద్దె భవనంలో కొనసాగుతున్న చిన్నగూడూరు ఠాణా





గంగారం మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్ ఏర్పాటు కోసం కేటాయించిన స్థలం

గందరగోళం!



ఒక మండలంలో గ్రామాలు.. మరో మండలంలో పోలీసుస్టేషన్లు

- జిల్లాలోని 26 గ్రామాల ప్రజల్లో అయోమయం
- స్థానికంగా ఠాణాలు లేకపోవడంతో అవస్థలు
- దూరాభారంతో ప్రజలు, ఎన్నికల విధుల్లో అధికారులకు ఇబ్బందులు
- తహసీల్దార్లు, పోలీసులదీ అదే పరిస్థితి..
- పీఎస్‌లకు సొంతభవనాల ఏర్పాటుకు విజ్ఞప్తి

మహబూబాబాద్ టౌన్, మార్చి23 : పాలనా సౌలభ్యం కోసం కొత్తగా ప్రభుత్వం మండలాలు ఏర్పాటు చేసింది.. కానీ, స్థానికంగా కార్యాలయాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడం మరిచింది.. దీంతో వివిధ పనుల కోసం వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఒక మండలంలో గ్రామాలుండగా, మరో మండలంలో పోలీస్‌స్టేషన్ ఉండటంలో కష్టాలను ఎదుర్కొంటున్నారు. మహబూబాబాద్ జిల్లాలో ఏడు మండల్లాలోని 26 గ్రామాలు పక్క మండలం పోలీస్‌స్టేషన్ పరిధిల్లో ఉండడంతో, వారికి అవస్థలు తప్పడం లేదు. సొంత మండలంలో రెవెన్యూతో పాటు అన్నిశాఖల పనులు జరుగుతున్నాయి. ఈ మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్ ఉన్నప్పటికి, అందులో కొన్ని గ్రామాలు మాత్రం పక్క మండలం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉంటున్నాయి. దీంతో ఠాణాకు సంబంధించి పనుల విషయంలో ఆయా గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు పక్క మండలానికి వెళ్లాల్సి దైన్యస్థితి నెలకొంది.

ఒక మండలంలో రెవెన్యూ కార్యాలయం ఉండగా.. మరో మండలం పోలీస్‌స్టేషన్ పరిధి ఉండడంతో ఆయా గ్రామాల ప్రజల ఫిర్యాదులు చేసేందుకు దూరాభారంతో సతమతమవుతున్నారు. కొన్ని గ్రామాల పరిధి పోలీస్‌స్టేషన్లు మండలమే కాదు..! నియోజకవర్గాలు సైతం మారడంతో ఇబ్బందిగా మారింది. ఎన్నికలు, ఇతరత్రా సమయాల్లో విధుల నిర్వహణలో అధికారులకు సమన్వయ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. 144 సెక్షన్ అమలు, కొన్ని కేసుల్లో తహసీల్దార్‌ల వద్ద బైండోవర్‌ల విషయంలో అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. రెవెన్యూ, పోలీస్‌శాఖ మండల అధికారులు సమన్వయంతో చేయాల్సిన పనుల్లో గందరగోళం నెలకొంటుంది. ఏ మండలంలో ఉన్న పోలీస్ స్టేషన్‌కు ఆ మండలంలోని అన్ని గ్రామాలు దాని పరిధి లోనే ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

జిల్లాలోని పలుచోట్ల సమస్యలు..

మహబూబాబాద్ జిల్లాలో 18 మండలాలు 461 గ్రామపంచాయతీలు ఉన్నాయి. అందులో ఏడు మండలాల్లోని 26 గ్రామాలు సొంత మండలంలో రెవెన్యూ, మరో మండలంలోని పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆ గ్రామాలు ఉండడంతో ఠాణాలో ఫిర్యాదు చేయాలంటే పక్కమండలానికి వెళ్లాల్సి వస్తుంది. గతంలో మహబూబాబాద్ మండల పరిధిలో ఉన్న బేతోలు, రజాలిపేట, శనిగపురం, అనంతారం, ఈదులపూసపల్లి, జమాండ్లపల్లి గ్రామాలను మునిసిపాలిటీలో విలీనం చేశారు. అయితే ఇందులో ఈదులపూసపల్లి, అనంతారం, శనిగపురం, జమాండ్లపల్లి గ్రామాలు మహబూబాబాద్ రూరల్ పీఎస్ పరిధిలో ఉండగా, మిగిలిన బేతోలు, రజాలిపేటతో పాటు మహబూబాబాద్ మండల పరిధిలోని మల్యాల, మాధవపురంతో పాటు కొత్తగా గ్రామపంచాతీలుగా ఏర్పాటైన చోక్లాతండా, రేగడితండా, ధామ్యతండాలు డోర్నకల్ నియోజకవర్గ పరిధిలోని కురవి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్నాయి. ఇక్కడ ఏకంగా మండలం కాదు.. నియోజకవర్గమే మార్పు జరిగింది.



పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయని ఇనుగుర్తి మండలకేంద్రం

కురవి మండలంలోని మోద్గుల గూడెం, కందికొండ, సూదనపల్లి, నల్లెల్ల గ్రామాలు సీరోలు పీఎస్ పరిధిలో ఉన్నాయి. సీరోలు మండలంలోని మన్నెగూడెం, చిలుక్కోయల పాడు, అందనాల పాడు, మోదుగుగడ్డ తండాలు డోర్నకల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్నాయి. కొత్తగా ఆవిష్కృతమైన ఇనుగుర్తి మండలంలో పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయక పోవడంతో ఆ మండలంలోని ఇనుగుర్తి, కోమటిపల్లి, కేసముద్రం పీఎస్‌లో, చిన్ననాగారం, చెట్ల ముప్పారం, పెద్దతండా, మీట్యాతండా, లక్ష్మీపురం జీపీలు నెల్లికుదురు పోలీస్ స్టేషన్ పరిధిలోనే కొనసాగుతున్నాయి. దీంతో ఆయా గ్రామాల ప్రజలు ఆయా పోలీస్‌స్టేషన్‌లకు వెళ్లాల్సి ఉండడంతో దూరాభారంతో ఇక్కట్లు పడుతున్నారు.

అద్దెభవనాల్లో కొత్త మండలాల పీఎస్‌లు

ప్రజలకు పాలన చేరువలో ఉండాలనే దృఢసంకల్పంతో గత బీఆర్ఎస్ సర్కార్ 2016 అక్టోబరులో నూతన జిల్లాలు, మండలాలను ఆవిష్కృతం చేసింది. జిల్లా ఆవిర్భావ సమయంలో నూతనంగా నాలుగు మండలాలు పెద్దవంగర, దంతాలపల్లి, చిన్నగూడూరు, గంగారం మండలాలు ఏర్పడ్డాయి. ఇందులో పెద్దవంగర, దంతాలపల్లి, చిన్నగూడూరు మండల కేంద్రాల్లో పోలీస్ స్టేషన్‌లు ఏర్పాటు చేసినప్పటికి భవనాలు లేక అద్దెభవనాల్లో కొనసాగుతున్నాయి. ఇక ఏజెన్సీ గంగారం మండలం ఏర్పాటు అయ్యాక ఆరు నెలలు మాత్రమే మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్‌ను నిర్వహించారు. ఆ తర్వాత కొత్తగూడ మండల కేంద్రంలోనే గంగారం మండల పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేశారు. ఆ మండల పరిధిలోని గ్రామాల

మిగతా 8వ పేజీలో..



ఇనుగుర్తిలో పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయాలి..

- బోగ అనిల్, చిన్న ముప్పారం, ఇనుగుర్తి మండలం

ఇనుగుర్తి మండలాన్ని కొత్తగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కానీ, పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయడం మరిచారు. ఇనుగుర్తిలో ఠాణాను ఏర్పాటు చేయకపోవడంతో ఈ మండలంలోని గ్రామాలు ఇటు నెల్లికుదురు, అటు కేసముద్రం మండలాల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్నాయి. దీంతో ఆయాగ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తహసీల్ ఆఫీస్ తరహాలో పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేసి, మండల పరిధిలోని అన్ని గ్రామాలను ఇనుగుర్తి పీఎస్ పరిధిలోకి మార్చాలి.

పోలీస్‌స్టేషన్ల పరిధిని మార్చాలి

- జి.సంతోష్, బేతోలు.. మహబూబాబాద్

ఏ మండలంలో ఉన్న గ్రామాలు అదే మండలంలోని పోలీస్‌స్టేషన్ పరిధిలోకి మార్చాలి. ఒక మండలంలో రెవెన్యూ ఇతర కార్యాలయాలు ఉంటే, మరో మండలంలో పోలీస్‌స్టేషన్ ఉండడంతో పనుల నిమిత్తం వెళ్లినప్పుడు దూరభారంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బేతోలు గ్రామం మానుకోట మునిసిపాలిటీలో విలీనమైనప్పటికి తమ గ్రామం ఇంకా డోర్నకల్ నియోజకవర్గ పరిధిలోని కురవి పోలీస్‌స్టేషన్ పరిధిలో కొనసాగుతోంది.





మరిపెడ సమీపంలోని పాలేరుగ్రిడ్ పంపుహౌస్‌ను పరిశీలిస్తున్న లెనిన్‌వత్సల్ టొప్పో

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు

- జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్ టొప్పో

మహబూబాబాద్, మార్చి23 (ఆంధ్రజ్యోతి) : వేసవి కాలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్ టొప్పో సూచించారు. జిల్లా కేంద్రంలోని మున్నేరువాగు, ఏటిగడ్డతండా వద్ద ఫిల్టర్ బెడ్, మరిపెడ వద్ద మిషన్ భగీరథ-గ్రిడ్ పాలేరు పంపుహౌస్‌ను శనివారం పరిశీలించారు. తాగునీరందించే ప్రాజెక్టులను, నీటిశుద్ధి ప్రక్రియ, పంపుహౌస్, ల్యాబ్‌ను సందర్శించి సంబంధిత ఇంజనీర్లను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని మునిసిపాలిటీలు, గ్రామాల్లో తాగునీరు సమస్య తలెత్తకుండా పక్కాప్రణాళికతో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే జిల్లా కేంద్రంలోని మున్నేరువాగు, ఫిల్టర్‌బెడ్, మిషన్‌భగీరథ పాలేరు, వరంగల్ సెగ్మెంట్ ద్వారా జిల్లాలో సుమారు 1,701 గ్రామాలకు మిషన్ భగీరథ తాగునీరు సరఫరా అవుతుందని చెప్పారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు జిల్లాలో ఇప్పటికే పలుమార్లు సమీక్షా సమావేశాలు నిర్వహించి, అధికారులకు సూచనలు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని నాలుగు మునిసిపాలిటీలు, 461 గ్రామ పంచాయతీల్లో తాగునీటి సమస్యలేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం నీటి వనరులను ఉపయోగించుకుంటూ గ్రామాల్లో చేతిపంపులు, బోర్లు, మంచినీటిబావులు తదితర నీటి సరఫరా వనరులను వాడకంలోకి తేవడానికి క్షేత్రస్థాయిలోప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. మానుకోట మునిసిపల్ కమిషనర్ నోముల రవీందర్, డీఈ ఉపేందర్, మిషన్ భగీరథ ఈఈ సురేందర్, డీఈ స్వామిదాస్, ఎంపీడీవో రేవతి, ఏఈ నిశాంత్ పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ సబ్ రిజిస్ట్రార్‌గా సుజాత



మహబూబాబాద్ టౌన్, మార్చి23 : మహబూబాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ సబ్ రిజిస్ట్రార్‌గా దామెళ్ల సుజాత శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈనెల 22న జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాల యంలో దంతాలపల్లి మండలం దాట్లకు చెందిన గుండగాని హరీష్ వద్ద నుంచి ఇంటి స్థలం భూరిజిస్ట్రేషన్ విషయంలో స్థానిక సబ్ రిజిస్ట్రార్ తస్లీమామహ్మద్ రూ.19,200 లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకుని, ఆమెను అరెస్టు చేసిన విషయం విధితమే. కాగా, మహ బూబాబాద్ ఇన్‌చార్జ్ సబ్ రిజిస్ట్రార్‌గా వరంగల్ డీఐజీ కార్యాలయ సూపరిండెంట్ సుజాతను ఫుల్ అడిషనల్ చార్జ్ (ఎఫ్ఏసీ)గా బదిలీచేస్తూ రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ వరంగల్ డీఐజీ సుభాషిణి ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో సుజాత బాధ్యతలను చేపట్టారు.

డీఆర్‌డీఏ పీడీ పురుషోత్తం సస్పెన్షన్



మహబూబాబాద్ రూరల్, మార్చి23 : జిల్లా డీఆర్‌డీఏ పీడీగా విధులు నిర్వహిస్తున్న పురుషోత్తంను సస్పెండ్ చేస్తూ శనివారం పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ సుల్తానియా ఉత్తర్వులు జారీ చేశారు. భూపాలపల్లి జిల్లాలో పీడీగా విధులు నిర్వహిస్తున్న సమయంలో ఆర్థిక, విధుల్లో నిర్లక్ష్యం, రికార్డులను అందించకపోవడం లాంటి అంశాలపై విచారణ చేపట్టగా, నిధులు దుర్వినియోగమైనట్లు తేలడంతో ఆయనను సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు. కాగా, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గత ఫిబ్రవరి 13న రాష్ట్రవ్యాప్తంగా డీఆర్‌డీఏ పీడీలు, జడ్పీ సీఈవోలు, డిప్యూటీ సీఈవోల బదిలీలు చేశారు. అందులో భాగంగా భూపాలపల్లి జిల్లా పీడీగా పనిచేస్తున్న పురుషోత్తం మహబూబాబాద్ జిల్లా డీఆర్‌డీఏ పీడీగా బదిలీపై వచ్చారు.

పోలీసుల్లో ట్యాపింగ్ టెన్షన్!

- వ్యవహారంలో వెలుగులోకి ఒక్కొక్కరి పేర్లు
- వరంగల్ ఖాకీలను వణికిస్తున్న లింకులు
- ప్రణీత్‌తో పాటు ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు పేరూ తెరపైకి
- భూపాలపల్లి ఏఎస్పీ భుజంగరావుకూ భాగస్వామ్యం
- అదుపులోకి తీసుకుని విచారిస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం
- ఇద్దరు సీఐల ప్రమేయం, పర్వతగిరి వార్ రూమ్‌పై ఆరా



(ఆంధ్రజ్యోతి ప్రతినిధి - వరంగల్)

సంచలనం రేపిన ఫోన్‌ట్యాపింగ్ కేసు వరంగల్ పోలీసులను ఓ కుదుపు కుదుపుతోంది. ఈ వ్యవహారంలో లింకులు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుండగా.. నాటి అధికారపక్షం అండతో.. ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ నేతల ఫోన్లను ట్యాప్ చేశారన్న ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ప్రత్యేక దర్యాప్తు బృందం ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావును అదుపులోకి తీసుకుని హైదరాబాద్‌లో విచారిస్తోంది. ఈ క్రమంలో ఉమ్మడి వరంగల్‌కు చెందిన పలువురు పోలీసుల అధికారుల పేర్లు తెరపైకి వస్తుండగా, పర్వతగిరి వార్‌రూమ్‌పై విచారణ చేస్తే మరికొందరు పోలీసుల ప్రమేయం కూడా బయటకు వస్తుందన్న అభిప్రాయాల మధ్య పోలీసుల్లో టెన్షన్ కనిపిస్తోంది.

కొందరు వరంగల్ పోలీసులే కీలకం

ఫోన్‌ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ప్రణీత్‌రావుది వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం మేడపల్లి కాగా, ఎస్ఐబీ చీఫ్‌గా ఉన్న టి.ప్రభాకర్‌రావు కూడా కీలక పాత్రధారియేనని ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణలో గుర్తించింది. ఈ మేరకు హైదరాబాద్‌లో ఉన్న ప్రభాకర్‌రావు ఇంట్లో సోదాలు నిర్వహించారు. ప్రభాకర్‌రావుది హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం నీరుకుళ్ల గ్రామం కాగా 2020జూన్ 30న పదవీవిరమణ చేశారు. అయితే అప్పటి సీఎం కేసీఆర్‌తో ఉన్న సత్సంబంధాలతో ప్రభాకర్‌రావును ఎస్ఐబీ చీఫ్‌గా నియమించారు. పై అధికారుల ఆదేశాల మేరకే ట్యాపింగ్ చేసినట్లు ప్రణీత్‌రావు పోలీసుల విచారణలో పేర్కొనటంతో ప్రభాకర్‌రావు ఇంట్లో తనిఖీలు చేపట్టడం వరంగల్ పోలీసుల్లో చర్చనీయాంశమైంది. ఇదే చర్చ జరుగుతున్న క్రమంలో భూపాలపల్లి ఏఎస్పీ భుజంగరావు సైతం ఫోన్ ట్యాపింగ్‌లో భాగస్వామ్యమయ్యారని దర్యాప్తు బృందం గుర్తించటంతో పాటు ఆయన అదుపులోకి తీసుకుని విచారిస్తోంది. ఐదు నెలల క్రితమే భుజంగరావు భూపాలపల్లికి బదిలీపై రాగా.. వచ్చినప్పటి నుంచే ట్యాపింగ్ కేసు దర్యాప్తు ప్రారంభం కావటంతో భూపాలపల్లి కంటే ఎక్కువ సమయం హైదరాబాద్‌కే పరిమితమైనట్టు సమాచారం. అలాగే ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారంలో భాగంగా వరంగల్ జిల్లా పర్వతగిరిలో వార్‌రూమ్ ఏర్పాటు చేసినట్టు విచారణలో తేలింది. ప్రణీత్‌రావు తన బంధువుల ఇంట్లో ఈ వార్‌రూమ్ ఏర్పాటు చేసి కొందరి సహకారంతో ట్యాపింగ్‌కు పాల్పడ్డారని ప్రచారం జరుగుతోంది. ఇదే కోణంలో దర్యాప్తు బృందం విచారించి రికార్డు చేసినట్టు తెలుస్తోంది. వరంగల్ కమిషనరేట్‌లో పని చేస్తున్న ఇద్దరు సీఐలు ప్రమేయం ఉందని, వారిని అదుపులోకి తీసుకున్నారనే ప్రచారం కూడా జరిగింది. అయితే ప్రణీత్‌రావును శనివారం వరకే పోలీసు కస్టడికి కోర్టు అనుమతిచ్చింది. ఈ తక్కువ సమయంలో ఎక్కువ సమాచారాన్ని సేకరించిన దర్యాప్తు బృందం మంగళవారం నుంచి రెండో విడత విచారణ చేపట్టనున్నట్లు సమాచారం. ఈ విడతలో పర్వతగిరి వార్‌రూమ్‌కు సహకరించిన ఖాకీల వివరాలు బయటకొచ్చే అవకాశం ఉందన్న చర్చ జరుగుతుండగా.. ఫోన్‌ట్యాపింగ్ లింకులు ఎవరెవరికి ఉన్నాయోనన్న ఉత్కంఠ మరింత పెరుగుతోంది.

పోరాటాలతోనే రైతుల సమస్యలకు పరిష్కారం

- కర్షకులను ఉగ్రవాదులుగా చూస్తున్న కేంద్రం
- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్‌రావు



మాట్లాడుతున్న పోతినేని సుదర్శన్‌రావు

కేసముద్రం, మార్చి 23 : రైతాంగ సమస్యలపై పోరాటాలతోనే ప్రభుత్వాల నుంచి పరిష్కారం లభిస్తుందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌ను శనివారం ఆయన సందర్శించారు. యార్డులో మొక్క జొన్నలను ఆరబోసుకున్న రైతులతో మాట్లాడి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఢిల్లీలో కనీస మద్దతు ధర కోసం పోరాటం చేస్తున్న కర్షకులపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని ఆరోపించారు. 13 నెలల పాటు ఉద్యమించి కేంద్రం తీసుకువచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయించారని తెలిపారు. రాష్ట్రంలో అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 20 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కేరళ మాదిరిగా అన్ని పంట ఉత్పత్తులకు క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ చెల్లించాలని అన్నారు. నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టుల్లో నీళ్లు లేక రాష్ట్రంలో 2.5లక్షల ఎకరాల్లో వరిపంట ఎండిపోతోందని అన్నారు. కేసముద్రం మార్కెట్లో పత్తి విక్రయాల్లో ధర నమోదు చేసిన అనంతరం వ్యాపారి వద్ద సరుకు దిగుమతి చేస్తూ సరుకు నాణ్యత లేదనే సాకుతో ధరలు తగ్గించి కొంటున్నారని ఆరోపించారు. నగదు చెల్లింపుల్లో కమీషన్ పేరిట కోత విధిస్తున్నారని, చెక్కులను అదేరోజు తేదీలతో కాకుండా వారం నుంచి పదిరోజుల అనంతరం డేట్‌వేసి జారీ చేస్తున్నారని అన్నారు. ఈ మార్కెట్లోని సమస్యలపై వ్యవసాయ శాఖమంత్రి చొరవ తీసుకొని పరిష్కరించాలని కోరారు. ఆయన వెంట సంఘం జిల్లా అధ్యక్షుడు గునిగంటి రాజన్న, ప్రధాన కార్యదర్శి శెట్టి వెంకన్న, ఉపాధ్యక్షుడు బొబ్బాల యాకూబ్‌రెడ్డి, గుడిపాటి రాజారావు, సోమిరెడ్డి, వెంకట్‌రెడ్డి, కావటి నర్సయ్య, రమేష్ ఉన్నారు.

రైతు భవన నిర్మాణానికి రూ. లక్ష విరాళం

హైదరాబాద్‌లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్మించే రైతు భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళాన్ని స్టేషన్ కేసముద్రానికి చెందిన అక్కాచెల్లెలు మార్తినేని మమత, సమతలు అందించారు. కేసముద్రంలో ఆ సంఘం రాష్ట్ర అధ్య క్షుడు పోతినేని సుదర్శన్‌రావుకు రూ.లక్ష చెక్కును సమత శనివారం అందజేశారు. తల్లి శ్రీలత జ్ఞాపకార్థం ఈ విరాళాన్ని ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గునిగంటి రాజన్న, శెట్టి వెంకన్న, బొబ్బాల యాకూబ్‌రెడ్డి, మార్తినేని పాపారావు పాల్గొన్నారు.



ఆనందాల కేళి.. హోలీ..

రంగుల పండుగకు సర్వం సిద్ధం

- కొన్నిచోట్ల నేడు.. మరికొన్ని ప్రాంతాల్లో రేపు..
- నేడు కామదహనం.. ఆలయాల్లో పౌర్ణమి హోమాలు, పూజలు
- రసాయన రంగులతో ప్రమాదమంటున్న పర్యావరణ వేత్తలు

7

రంగుల పండుగ వచ్చింది.. హోలీ వేడుకలు సంబురంగా జరుపుకునే వేళ ఆసన్నమైంది. కొన్నిచోట్ల ఆదివారం (నేడు), కొన్నిప్రాంతాల్లో సోమవారం (రేపు) హోలీని ఆడుకోవడానికి ప్రజలు సన్నద్ధమయ్యారు. ఈ పండుగ పురాణ ఇతిహాసాల్లోనూ చోటు సంపాదించుకుంది. తెలుగు మాసాల్లో చివరిదైన 'ఫాల్గుణ మాసం' అంటే శ్రీమహావిష్ణువుకు మహా ఇష్టమని ఆధ్యాత్మిక గ్రంథాలు పేర్కొంటున్నాయి. ఈ మాసంలోనే స్వామికి ప్రీతి పాత్రమైన లక్ష్మీదేవి ఉద్భవించిందని, అందుకే లక్ష్మీనారాయణుల ఆరాధనకు ఈ మాసం అన్ని విధాలా అనుకూలమని చెబుతారు. ఈ వేడుకని జరుపుకొనే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని, ఆరోగ్యానికి హానికలిగించే, రసాయనాలు కలిసిన రంగులను వాడొద్దని వైద్యులు సూచిస్తున్నారు. అలాగే రంగులు పూసుకొని మద్యం సేవించి వాహనాలతో రోడ్లపై విచ్చలవిడిగా ప్రవర్తించే వారిపై చర్యలు తీసుకునేందుకు పోలీసులు కూడా సిద్ధమయ్యారు.

- మహబూబాబాద్ ఎడ్యుకేషన్ / వరంగల్ కల్చరల్

WANTED

- PRO's (Full Time / Part Time) : Each Mandal
- WARDENS (Full Time) : Male - 5 & Female - 5
- CAMPUS INCHARGES : Male - 1 & Female - 1

Walk in Interviews on 26-03-2024 at 10 am to 5 pm

NARAYANA JUNIOR COLLEGE
100 Ft. Raod, Jawahar Colony "X" Road, NGO's Colony, HANAMKONDA.
Contact : 8099933165

SHIVANI
Educational Institutions
Hanumakonda, Warangal

FACULTY RECRUITMENT

A globally acclaimed educational Institution with the proven track record of quality education invites application for thefollowing positions

Sl.No.	POSITION	POSTS	QUALIFICATION & EXPERIENCE
	PRINCIPAL & VICE – PRINCIPAL		
1	Principal	1	M.Sc. B.Ed/B.Sc. B.Ed with 5+years of teaching experience including at least 3 years of administrative experience.
	Vice – Principal	1	
	IIT - FACULTY		
2	Maths, Physics, Chemistry	Each Subject 2	M.Sc./B.Sc. B.Ed-Min. 5+years of teaching experience
	TEACHERS FOR- Primary (I – V) & Higher Sections (VI – X)		
3	Maths, Physics, Chemistry Biological Science, Social	Each Subject 2	M.Sc.B.Ed./B.Sc., B.Ed - Min. 3+years of teaching experience.
4	Telugu, Hindi, English, EVS, Computer Science	Each Subject 3	M.A (Eng)/M.A (Tel)/M.A (Hindi)/T.T.C Min. 3 + years of teaching experience.
5	Pre – Primary	4	Any Degree with B.Ed/T.T.C Min. 2 + years of teaching experience.
6	PET'S	2	B.P.Ed- Min. 2+ years experience.
7	A.O's (Male/Female)	2	Any Degree - Min. 2+ years experience.
8	Hostel Wardens (M/F)	4	Any Degree

Walk – in Interview along with original certificates from 29th March to 31st March-2024. Time: 9.00 am to 6.00 pm
Venue: SHIVANI JUNIOR COLLEGE
Opp: Sumangali Function Hall, NGO's Colony Road, Ashoka Colony, Hanumakonda.
SALARY: Attractive and commensurate with quality.

Shivani HIGH SCHOOL
Bheemaram, Near: K.U.Police Stn. Hanumakonda, Warangal
Mail: shivanihighschool2015@gmail.com

Baby Sainik High School
Gopalapur 'X' Road, Hanumakonda
Mail:bshs21218@gmail.com

For More Details Contact: 7702926825/9849346992/8688168681

Economy Classified Display COLOUR CLASSIFIED DISPLAY
ఆంధ్రజ్యోతి లో ప్రకటన ఇవ్వండి - అధిక ప్రచారం పొందండి
బ్లాక్ & వైట్ స్క్వేర్ సెం.మీ. Rs.170/-
ప్రతి మంగళ వారం & శుక్ర వారం మాత్రమే కలర్ స్క్వేర్ సెం.మీ. Rs. 220/-
సింగిల్ మరియు డబుల్ కాలమ్స్ మాత్రమే...
వివరాలకు సంప్రదించగలరు
హన్మకొండ : 9985411677, 9985411676,
వరంగల్ : 9985406150, 9985408173
జనగామ : 9866431354, మహబూబాబాద్ : 9985418040
తొర్రూరు : 9985408003 జయశంకర్ : 9985401232

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30

SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00	SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC శివశక్తి ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00	SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.00,6.00,9.00
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00	శ్రీసాయిరాం 70ఎంఎం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,11.45,2.30,8.00,10.00	జిఎస్‌ఎమ్ - మదీనగూడ 10.20,1.30,4.40,7.50,10.50
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.35,1.20,4.00,7.30,10.30	నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.00,1.10,4.20,7.30,10.40
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.20,1.30,4.40,7.50,11.00	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.00,1.10,4.20,7.30,10.40
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,1.10,4.20,7.30,10.40	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.30,1.35,4.40,7.45,10.50
ఆర్.కె. - బంజారాహిల్స్ 10.20,1.30,4.40,7.50,11.00	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,1.35,4.40,7.45,10.50
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.00,1.10,4.20,7.30,10.40	మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.05,4.10,7.15,10.20
గలేరియా - పంజాగుట్ట 10.05,1.10,4.20,7.30,10.40	సుధా - శాలిబండ 11.00,2.05,5.10,8.15,11.20

ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీటౌన్ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఆట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్2 నోమ - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	స్కైమాల్ - సనత్‌నగర్
జిఎస్‌ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	షా షహెన్‌షా - చింతల్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మంత్రామాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మాలాలి
సుధా - శాలిబండ	జె.పి.సినిమాస్ - చందానగర్
డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్	మరియు మీ అభిమాన థియేటర్లలో

విజయవంతమైన 2వ వారం

వెండి తెరపై ఘన చరిత్ర సృష్టిస్తున్న గత చరిత్ర
బాక్సాఫీస్ దగ్గర విజయపథంగా దూసుకుపోతున్న



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	రంగ 70ఎంఎం - జీడిమెట్ల 2.00,9.00
అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30	అంజలి 70 - సికింద్రాబాద్ 11.00,2.15,6.00,9.15
తారకరామ - కాచిగూడ 11.15,2.15	శ్రీకృష్ణ 70 - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ - మూసాపేట్ 11.20,6.20	స్వప్న 70ఎంఎం - కాటెదాన్ 2.15,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 2.30PM	లక్ష్మి - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00
శాస్త్రి 70 - ఇసిఐఎల్ 11.15,2.15,6.15,9.15	శ్రీలక్ష్మి క.మం - అల్వాల్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ - వనస్థలిపురం 2.15,9.15	మెట్రో 70 - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి 70 - కీసర 11.00,2.00,6.00,9.00	

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 3.15,8.30	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.40,4.20,7.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 12.20,7.15	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40,4.20,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.20,10.35	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.35,4.30,10.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.50,10.45	ఏషియన్ రాధిక - కాప్రా 1.15,10.30
ఆర్.కె. - బంజారాహిల్స్ 7.00pm	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.20,7.35
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.25pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.35,1.40,7.30,10.40
గలేరియా - పంజాగుట్ట 4.25,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.00,10.50
ఐకాన్ - హైటెక్‌సిటీ 11.00pm	సినిమాస్ - బాలానగర్ 10.50,5.00,10.50
పివిఆర్ - ఎర్రమంజిల్ 1.15,7.40	సినిమాస్ - చందానగర్ 5.00,10.50
పివిఆర్ - ముసారాంబాగ్ 4.25,10.50	సినీటౌన్ - మియాపూర్ 10.10pm
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.40pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 12.30,6.45,10.00
ఆట్రియమ్ - గచ్చిబౌలి 11.00pm	మూవీటైమ్ - అమీర్‌పేట 10.00pm
ఎస్2 నోమ - మల్లాపూర్ 12.30,6.45,10.00	స్కైమాల్ - సనత్‌నగర్ 10.30pm
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 2.40pm	టివోలి - సికింద్రాబాద్ 5.00,10.30
ఎం.పి మాల్ - కాచిగూడ 5.00pm	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 4.45,10.30
జిఎస్‌ఎమ్ - మదీనగూడ 2.15,10.00	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 9.15pm
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.30,7.40	షా షహెన్‌షా - చింతల్ 9.30pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.40,7.10	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,2.45,6.15,9.45
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.20,7.30,10.30	మూవీమ్యాక్స్ - మాలాలి 1.30,7.30
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 4.15,10.20	జె.పి.సినిమాస్ - చందానగర్ 1.30,4.30,10.40
మంత్రామాల్ - అత్తాపూర్ 4.30,10.00	
సుధా - శాలిబండ 8.00,10.10	
డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ 4.30,10.50	
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 1.20,10.20	

BHUVANESHWARI PICTURES

ఏప్రిల్ 6న బ్రహ్మాండమైన విడుదల



ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ప్రసాద్స్ నెక్లెస్ రోడ్ / AMB గచ్చిబౌలి రోడ్ / టివోలి
ఏషియన్ సినీమార్ట్ ఆర్.సి.పురం / ఏషియన్ లక్ష్మీకళ సినీప్రైడ్
PVR: ఫోరంమాల్ - కూకట్‌పల్లి, సెంట్రల్ - పంజాగుట్ట, ఇన్‌ఆర్బిట్ - మాదాపూర్, ఎల్&టి - పంజాగుట్ట, ఐకాన్ - మాదాపూర్, ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి, ఆట్రియమ్ - గచ్చిబౌలి, ఆర్.కె - బంజారాహిల్స్, ముసారాంబాగ్, ఎర్రమంజిల్, ఎస్2 - మల్లాపూర్
INOX: జివికె - బంజారాహిల్స్, ఎంపి మాల్ - కాచిగూడ, జిఎస్ఎమ్ - మదీనాగూడ, నెక్లస్ - కావాడిగూడ
MIRAJ: శాలిని శివాని - కొత్తపేట, ఎ2ఎ సెంట్రల్‌మాల్ - బాలానగర్, సినీటౌన్ - మియాపూర్, రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి, గీత - చందానగర్
Cinépolis: సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి, డిఎస్ఎల్ - ఉప్పల్, మంత్రా - అత్తాపూర్, సుధ - శాలిబండ
ASIAN: రాధిక - కాప్రా, సినీస్క్వేర్ - ఉప్పల్, ఎమ్ క్యూబ్ - అత్తాపూర్, సినీప్లానెట్ - కొంపల్లి, శివగంగ - గడియన్నారం, స్వప్న - కాటెదాన్, ఎంజేఆర్ ముక్తా ఎ2 - నారపల్లి
ఏషియన్ శ్రీ షణ్ముఖ హెచ్ఎంటి చింతల్ / మల్టీప్లెక్స్ విజయలక్ష్మి / ప్లాటినమ్ మూవీ గచ్చిబౌలి
తాళ్లపల్లి థియేటర్స్ ఐడిపిఎల్ ఎక్స్ రోడ్స్ / జిపిఆర్ కూకట్‌పల్లి

SBK FILMS - 9849761038/9652052424

ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్	ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	గలేరియా - పంజాగుట్ట	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	సినీ ప్లానెట్ - కొంపల్లి
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	జిఎస్‌ఎమ్ - మదీనగూడ	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఎస్2 70 - వరంగల్	శ్రీనివాస - నర్సాపూర్	తిరుమల 70ఎంఎం - గజ్వేల్
శ్రీదేవి 70 - హన్మకొండ	తిరందాస్ 70 - కరీంనగర్	లినోచ 70ఎంఎం - కారెపల్లి
శ్రీనివాస - కరీంనగర్	శ్రీదేవి 70ఎంఎం - కొత్తకోట	వెంకటేశ్వర 70ఎంఎం - కోదాడ
గీతా - నిజామాబాద్	రామకృష్ణ 70 - నగర్‌కర్నూల్	హరిహర క.మం - జమ్మికుంట
వేణుమాల్ - నిజామాబాద్	భువనేశ్వరి 70 - విజా	కృష్ణ టాకీస్ - నందిపేట
సినిమాస్ - ఆర్మూర్	రామకృష్ణ 70 - వనపర్తి	లక్ష్మి టాకీస్ - లింగలఘన్‌పూర్
తిరుమల - మహబూబ్‌నగర్	శ్రీనివాస టాకీస్ - అమంగల్	మరియు మీ అభిమాన థియేటర్లలో

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

విజయవంతమైన 3వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.15,6.00,9.15

ఈ నెల 27న గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ బర్త్ డే సందర్భంగా



మీ అభిమాన థియేటర్లలో



నేడే చూడండి
సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,6.00,9.00



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00

లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.15am

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.20am	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00am
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.35am	సినిమాస్ - చందానగర్ 4.40pm
ఎస్2 నోమ - మల్లాపూర్ 1.05pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 3.45pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 7.15pm

శ్రీదేవి - హన్మకొండ	హరిహర 70 - జమ్మికుంట	వెంకటరమణ 70 - జడ్చర్ల
సత్య 70ఎంఎం - సూర్యాపేట	తిరుమల 70 - కరీంనగర్	పరమేశ్వరి 70 - కొత్తగూడెం
సత్యలక్ష్మి 70ఎంఎం - అచ్చంపేట	శ్రీదేవి 70ఎంఎం - కొత్తకోట	వాసవి 70ఎంఎం ఎ/సి - వైరా

కళారత్న మూవీస్ 7815971127/ 9848028739

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.00pm
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.15am

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.25pm	జిఎస్‌ఎమ్ - మదీనగూడ 1.30pm
ఎస్2నోమ - మల్లాపూర్ 1.15pm	నెక్లెస్ సత్వ - కవాడిగూడ 4.15pm

శ్రీకృష్ణ 70ఎంఎం ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00

ఎస్2 - వరంగల్	శివ సాయి 70ఎ/సి - విజా	నేషనల్ 70 ఎ/సి - కల్వకుర్తి	శ్రీనివాస 70 - హుజూర్‌నగర్
వెంకటేశ్వర 70 - కరీంనగర్	వేణుమాల్ - నిజామాబాద్	రామా 70ఎంఎం - వనపర్తి	వెంకటరమణ 70 - జడ్చర్ల
సాయిరాం 70 - ఖమ్మం	నటరాజ్ 70 - నిజామాబాద్	పిఎన్ఎస్ 70ఎంఎం - నల్గొండ	సాయిబాబా 70 - శంకర్‌పల్లి
పరమేశ్వరి 70 - కొత్తగూడెం	వెంకటేశ్వర - మహబూబ్‌నగర్	న్యూఅశోక 70 - గోదావరిఖని	కాకతీయ 70 - పరకాల
శ్రీనివాస 70 - నర్సాపూర్	భవాని 70 ఎ/సి - కొత్తకోట	భద్రాద్రి 70 - భువనగిరి	శ్రీనివాస 70 - జగిత్యాల
			మౌర్య క.మం - నెక్కొండ

NTR CINEMAS 9030161717

SUPER HIT నేడే చూడండి



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.30am	డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ 6.05pm
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 4.15pm	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 7.15pm
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 8.00pm	సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.15,10.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.30pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.15pm
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 3.20pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.30,7.15
గలేరియా - పంజాగుట్ట 1.50pm	ఏషియన్ రాధిక - కాప్రా 4.30pm
ఐకాన్ - హైటెక్‌సిటీ 5.10pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.15pm
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 4.50pm	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 8.10pm
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 5.45pm	సినిమాస్ - బాలానగర్ 8.10pm
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 7.40pm	సినిమాస్ - చందానగర్ 8.10pm
అట్రియమ్ - గచ్చిబౌలి 4.50pm	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.15,7.15
ఎస్2 నోమ - మల్లాపూర్ 7.15pm	మూవీటైమ్ - అమీర్‌పేట 8.00pm
జిఎస్‌ఎమ్ - మదీనగూడ 4.30pm	స్కైమాల్ - సనత్‌నగర్ 5.00pm
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.50pm	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 6.15pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 2.00pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.50,7.30
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 4.55pm	

ఎస్2 - వరంగల్	శ్రీనివాస 70 - కరీంనగర్	వేణుమాల్ - నిజామాబాద్	కె.జె.ఆర్ మాల్ - ఆర్మూర్
శ్రీదేవి మాల్ - హన్మకొండ	తిరుమల - సూర్యాపేట్	గీతా - నిజామాబాద్	మిరాజ్ సినిమాస్ - రాయచూర్

DISTRIBUTION BY PVR INOX PICTURES

ఆనందాల కేళి.. హోలీ..

రంగుల పండుగకు సర్వం సిద్ధం ● నేడు కామదహనం, ఆలయాల్లో పూజలు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్/వరంగల్ కల్చరల్, మార్చి 23: హోలీ పూర్ణిమ పండుగను జరుపుకొనేందుకు ఉమ్మడి వరంగల్ జిల్లా వాసులు సిద్ధమయ్యారు. సోమవారం హోలీ పండుగ నేపథ్యంలో ఆదివారం కాముని పున్నం సందర్భంగా కామ దహనానికి ఏర్పాట్లు చేస్తున్నారు. పురాణాల కాలం నుంచి వర్గ బేధాలకు తావులేకుండా స్నేహభావాన్ని పెంపొందించే వేడుకగా పాల్గుణ మాసంలో జరుపుకొనే ఈ పండుగ. పాల్గుణ పౌర్ణమి అంటే ఒక విశిష్టతతో కూడిన పండుగ. పౌర్ణమి తోడు కావడంతో ఆ రోజున ఆలయాల్లో ప్రత్యేక హోమాలు, అభిషేకాలు, అర్చనలు, వ్రతాలను ఆచరిస్తారు. చారిత్రక శ్రీభద్రకాళి అమ్మవారికి వసంతోత్సవ వేడుకను నిర్వహించి ప్రత్యేక పూజలు చేస్తారు. ఇతర దేవాలయాల్లో కూడా పౌర్ణమి పూజలు, ప్రసాద వితరణలు ఏర్పాటు చేశారు. అలాగే హోలీ పండుగ రోజున దేవుడి ఆశీర్వాదంగా మూడేళ్లలోపు చిన్నారులకు బిస్కెట్లతో తయారు చేసిన దండలను మెడలో వేస్తారు. తెలంగాణ ప్రాంతంలో హోలీ పండుగలో ఇది సంప్రదాయంగా వస్తోంది.

రెండు రోజులు వేడుకలు

హోలీ పండుగ ఏరోజు జరుపుకోవాలన్న విషయంలో ప్రతీ సారిలాగే ఈసారి కూడా కొంత అయోమయం నెలకొంది. ఈ ఏడాది పౌర్ణమి ఆదివారం, సోమవారం రెండు రోజులు ఉండగా కొందరు ఆదివారమే ఈ పండుగ జరుపుకోనుండగా మరికొన్ని చోట్ల సోమవారం హోలీ జరుపుకునేందుకు సిద్ధమవుతున్నారు.

కామదహనం ఎందుకంటే..

ఫాల్గుణ శుద్ధ చతుర్ధశి రోజున 'కామదహనం', ఫాల్గుణ పౌర్ణమినాడు కాముని పున్నమి పేరిట సంబరాలు జరుగుతాయి. లోకకల్యాణం కోసం పార్వతీపరమేశ్వరుల కల్యాణం జరిపించాలని దేవతలు నిర్ణయిస్తారు. పార్వతిదేవిపై పరమశివుడి దృష్టి నిలిచేలా చేయమని మన్మథుడిని కోరుతారు. అలవాటు ప్రకారం శివుడిపైకే మన్మథుడు బాణాన్ని ప్రయోగించి, ఆయనకు తపోభంగం చేస్తాడు. ఆగ్రహావేశాలకు లోనైన శివుడు మూడో కన్ను తెరిచి మన్మథున్ని భస్మం చేస్తాడు. అలా కోరికలు దహింపజేసిన రోజు కావడం వల్ల ఆ రోజు 'కామదహనం' పేరుతో మన్మథుడి బొమ్మను గడ్డితో చేసి తగుల బెడతారు

పురాణాల్లో ఇలా..

పురాణాల్లో హోలీ పండుగకు వెనుక ఓ కథ ప్రచారంలో ఉంది. రాక్షసులకు రాజైన హిరణ్యకశపుడు సుదీర్ఘ కాలం తపస్సు చేసి పగలు, రాత్రి, ఇంటా, బయట, భూమిపై, ఆకాశంలో, మనుషులు, జంతువులు, అస్త్రాలు, శస్త్రాలతో చావులేని వరాన్ని బ్రహ్మదేవుడిచే పొందుతాడు. ఆ అహంకారంతో స్వర్గం, భూమిపై దాడిచేసి ప్రజలంతా దేవుళ్లను ఆరాధించడం మానేసి తననే పూజించాలని ఆజ్ఞాపిస్తాడు. తన కుమారుడైన ప్రహ్లాదుడు విష్ణుమూర్తి భక్తుడు కావడంతో అతన్ని కూడా చంపించేందుకు అనేక ప్రయత్నాలు చేసి విఫలమవుతాడు. ఆ క్రమంలో హిరణ్యకశపుడి సోదరి హోలీక ఒడిలో చితిలో కూర్చోవాలని ప్రహ్లాదున్ని ఆజ్ఞాపిస్తాడు. మంటల నుంచి రక్షించే శాలువా ఆమె ధరించి ఉండడం వల్ల ఎలాంటి హానీ ఆమెకు మాత్రం జరగదని హిరణ్యకశపుడి నమ్మకం. తండ్రిమాట ప్రకారం హోళిక ఒడిలో కూర్చుని చితిలోకి వెళ్లడానికి అంగీకరించిన ప్రహ్లాదుడు తనను రక్షించాలని విష్ణుమూర్తిని వేడుకుం టాడు. ఆమె చితిలో కూర్చోగానే హోళిక శాలువా ఎగిరిపోయి ప్రహ్లాదున్ని కప్పుతుంది. హోళిక అందరి ముందే మంటల్లో కాలిపోతుంది. రాక్షసి అయిన హోళిక దహనం సందర్భంగా ఈ 'హోళీ' పండుగ జరుపుకుంటున్నట్లు విశ్వసిస్తారు.

కృత్రిమ రంగులతో ప్రమాదం

హోలీకి వినియోగించే రంగుల్లో వివిధ రసాయనాలు ఉండి చర్మవ్యాధులు, రోగాలను కలిగిస్తాయి. సహజసిద్ధంగా లభించే వనరులతో హోలీ పండుగను జరుపుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. రసాయనాలకు సంబంధించి పారిశ్రామికంగా తయారైన కృత్రిమ రంగులవల్ల కలిగే దుష్ప్రభావాలు తెలుసుకుని ప్రకృతిలో సహజసిద్ధంగా లభించే పదార్థాల నుంచి సురక్షితమైన రంగులను ఏ విధంగా చేయవచ్చో తెలుసుకుని ఆ రంగులనే ఉపయోగించుకుంటే ఇటు ఆరోగ్యానికి, అటు పర్యావరణానికి మేలు జరుగుతుంది. రసాయన రంగుల్లో నలుపు లెడ్ ఆక్సైడ్ ద్వారా కిడ్నీ పాడైపోయే ప్రమాదముంది. ఆకుపచ్చ కాపర్ సల్ఫేట్ ద్వారా కళ్ల దురద రావచ్చు, తాత్కాలింగా చూపుపోవచ్చు. సిల్వర్ అల్యూమినియం బ్రోమైడ్‌తో క్యాన్సర్‌కు దారితీసే లక్షణం చోటు చేసుకుంటాయి. నీలం పర్షియన్ బ్లూతో చర్మసంబంధ వ్యాధి, ఎరుపు మెర్క్యురీ సల్ఫేట్‌తో చర్మక్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది.



సహజ రంగుల తయారీకి ఉపయోగించే మోదుగు పూలు (ఫైల్)

సహజరంగు తయారీ

మోదుగుపువ్వు ప్రస్తుత వేసవి కాలంలో చాలా ప్రాంతాల్లో లభ్యమవుతుంది. దీనిని వేడినీళ్లలో ఉడికిస్తే ఎరుపురంగు వస్తుంది. దీనిని హోళీ రంగుగా ఉపయోగించవచ్చు. దీంతో ఏ విధమైన ఇబ్బందీ ఉండదు. వావిలాకు, జామాయిల్ ఆకులను ఉడికిస్తే ఎరుపు, పసుపు రంగులు లభిస్తాయి. ఇవి ఆరోగ్యానికి కూడా మంచివి. బీట్‌రూట్‌ను ముక్కలుగా తరిగి నీళ్లలో వేస్తే ఎరుపు రంగు నీరు లభ్యమవుతుంది. గులాబీ రేకులు నానబెట్టి కూడా రంగులు పొందవచ్చు.





వరంగల్ నగరంలో అమ్మకానికి సిద్ధంగా ఉన్న రంగులు చల్లుకునే బొమ్మ పైపులు, రంగులు

ఓటింగ్ శాతం పెంపునకు కృషి

వరంగల్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ప్రావీణ్య

(వరంగల్ - ఆంధ్రజ్యోతి ప్రతినిధి)



ప్రజాస్వామ్యంలో వజ్రాయుధం లాంటి ఓటు హక్కును ప్రతీ ఒక్కరు స్వేచ్ఛగా వినియోగించుకునేలా అవగాహన కల్పించడంతో పాటు ఏర్పాట్లు చేస్తున్నామని, ఫలితంగా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నామని వరంగల్ పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, వరంగల్ కలెక్టర్ పి.ప్రావీణ్య స్పష్టంచేశారు. ఇక ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు చేసేందుకు, ఓటరుకు సహాయంగా ఉండేందుకు ప్రత్యేకంగా యాప్‌లను ఎన్నికల సంఘం అందుబాటులోకి తెచ్చిందని, అలాగే 24గంటలు అందుబాటులో ఉండే కంట్రోల్‌రూమ్‌లను కూడా ఏర్పాటు చేశామన్నారు. పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంతంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు యంత్రాంగం అనుసరిస్తున్న ప్రణాళి గురించి ఆమె శనివారం 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వివరించారు.

ఆంధ్రజ్యోతి ప్రతినిధి: వరంగల్ లోక్‌సభ ఎన్నికల కోసం ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నారు?

కలెక్టర్ : మే 13న జరిగే పోలింగ్ నిర్వహణతో పాటు ప్రస్తుతం అమల్లో ఉన్న ఎన్నికల కోడ్‌ను పకడ్బందీగా అమలు చేసేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నాం. వరంగల్ లోక్‌సభ స్థానం పరిధిలో ఉన్న వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, భూపాలపల్లి, పరకాల, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి, వర్ధన్నపేట అసెంబ్లీ నియోజకవర్గాల్లో కలిసి మొత్తం 18,16,500మంది ఓటర్లు ఉండగా, 1,899 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశాం. వీటిలో 419 సమస్యాత్మక కేంద్రాలున్నట్టు గుర్తించాం. ఎన్నికల నిర్వహణ కోసం 10వేల మంది సిబ్బందిని సిద్ధం చేస్తున్నాం. 130శాతం ఈవీఎంలు, వీవీప్యాట్లు అందుబాటులో ఉన్నాయి. ఇప్పటికే అన్ని ఈవీఎంల పనితీరును పరిశీలించాం. ఎక్కడా ఈవీఎంలు మొరాయించకుండా చర్యలు చేపట్టాం. పోలింగ్ సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియను నిర్వహిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : ఓటింగ్ శాతం పెంపుదలకు తీసుకుంటున్న చర్యలు గురించి?

కలెక్టర్ : ప్రతీ ఒక్కరు స్వేచ్ఛగా ఓటు వేసేలా చర్యలు తీసుకుంటున్నాం. గత లోక్‌సభ ఎన్నికల్లో 63.7శాతం పోలింగ్ నమోదైంది. ఈసారి ఆ పోలింగ్‌శాతాన్ని పెంచడంపైనే దృష్టి పెట్టాం. ఇప్పటికే పలు రూపాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు విద్యార్థుల ద్వారా తల్లిదండ్రులకు సంకల్ప్ పత్రాలు అందిస్తున్నాం. 340క్యాంపస్ అంబాసిడర్లు, ఓటర్ అవేర్నస్ ఫోరంలను ఏర్పాటు చేస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల కంటే వరంగల్ మహానగరంలో ఓటింగ్ శాతం తక్కువగా ఉంటోంది. కానీ ఈసారి ఓటింగ్ శాతాన్ని పెంచడానికి చర్యలు తీసుకుంటున్నాం. మెప్మా సహకారంతో మహిళాసంఘాలతో సమావేశాలు నిర్వహిస్తున్నాం. ఓటర్లు పోలింగ్‌కు వచ్చేలా అవగాహణ కల్పిస్తున్నాం. అలాగే భూపాలపల్లి నియోజకవర్గంలోనే 10 నక్సల్స్ సమస్యాత్మక కేంద్రాలు, నాలుగు సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించాం. ఆయా ప్రాంతాల్లో ప్రశాంతంగా ఓటింగ్ జరిపించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి : ఎన్నికల ఫిర్యాదులు, సహాయానికి సంబంధించి..?

కలెక్టర్ : ఓటర్లకు 24గంటలపాటు అందుబాటులో ఉండేలా వరంగల్, హనుమకొండ, భూపాలపల్లి, జనగామ జిల్లా కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశాం. టోల్ ఫ్రీ నెంబరు 1950కి కాల్‌చేసి కూడా ఫిర్యాదులు చేయవచ్చు, సహాయం కూడా పొందవచ్చు. అలాగే సి-విజిల్ యాప్ ద్వారా కూడా ఎన్నికల సంబంధించిన ఫిర్యాదులు చేయొచ్చు. ఈ యాప్‌లో వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటున్నాం. అలాగే రాజకీయ పార్టీల కోసం సువిధ యాప్ అందుబాటులో ఉంది. ఈ యాప్ ద్వారా ఎన్నికల ర్యాలీలు, సభలు, సమావేశాలకు సంబంధించి దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. అలాగే ఓటర్ల కోసం ఓటరు హెల్ప్ లైన్ యాప్ కూడా అందుబాటులో ఉంది.

ఆంధ్రజ్యోతి : ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీ అమలుకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు?

కలెక్టర్ : వరంగల్ లోక్‌సభ పరిధిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తున్నాం. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ బృందాలైన ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, వీఎస్‌టీ, వీవీటీ తోపాటు అకౌంట్స్ టీమ్స్, సెక్టార్ ఆఫీసర్ల నియామకం చేశాం. అలాగే పోలీసుశాఖతో కలిసి కీలకమైన ప్రాంతాల్లో తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేశాం. ఎన్నికల నియమావళిపై ఇప్పటికే రాజకీయ పార్టీలతో సమావేశాన్ని నిర్వహించాం. పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నాం. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, వాల్ రైటింగ్స్, పోస్టర్లు, ఫ్లెక్సీలు, ఫ్లాగ్స్ తొలిగిస్తున్నాం. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఎంసీసీ, సర్వేలెన్స్ బృందాలు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను, ఎంసీఎంసీ కమిటీలను ఏర్పాటు చేశాం. ప్రతీ ఒక్కరు ఎన్నికల ప్రవర్తన నియామవళిని పాటించాలి.

ఆంధ్రజ్యోతి : ఓటరు నమోదుకు ఇంకా సమయం ఉందా..?

కలెక్టర్ : అవును ఇంకా సమయం ఉంది. ఏప్రిల్ 1వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన వారు ఓటరుగా నమోదవ్వొచ్చు. గతంలో జనవరి 1వ తేదీ వరకు 18ఏళ్లు నిండిన వారికే అవకాశం ఉంది. కానీ ఈసారి ఏప్రిల్ 1వ తేదీ వరకు 18ఏళ్లు నిండిన వారు అర్హులవుతారని ఎన్నికల సంఘం ప్రకటించింది. ఏప్రిల్ 15 వరకు కొత్త ఓటరు నమోదుకు గడువున్న నేపథ్యంలో అవకాశాన్ని వినియోగించుకోవాలి. కొత్తగా ఓటు హక్కు పొందిన వారికి కూడా ఓటరు గుర్తింపు కార్డులు అందించేందుకు ఏర్పాటు చేస్తున్నాం. అలాగే ఫాం- 18 ద్వారా చేర్పులు, మార్పులు చేసుకునే వారికి మార్చి 25వ తేదీ వరకు గడువుంది.

ఎంహెచ్ నగర్‌లో లింగ నిర్ధారణ పరీక్షలు

దాడి చేసిన పోలీసులు.. డాక్టర్, నర్సుపై కేసు

మొబైల్ స్కానింగ్ మిషన్ స్వాధీనం



పోలీసులు స్వాధీనం చేసుకున్న స్కానింగ్ మిషన్

వరంగల్ మెడికల్, మార్చి 23: వరంగల్ దేశాయిపేట ఎంహెచ్ నగర్‌లో ఓ స్కానింగ్ సెంటర్‌పై పోలీసులు దాడి చేసినట్లు తెలిసింది. ఈ సెంటర్‌లో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పోలీసులకు అందిన పక్కా సమాచారం అందింది. దీంతో శనివారం ఓ మహిళా కానిస్టేబుల్‌తో పాటు మరో కానిస్టేబుల్ మఫ్టీలో వెళ్లినట్లు సమాచారం. మొత్తం స్కానింగ్ సెంటర్‌లో ఆ సమయంలో ముగ్గురు గర్భిణులు ఉన్నట్లు తెలిసింది. అనంతరం అక్కడ గర్భ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నట్లు నిర్ధారణకు వచ్చాక మఫ్టీలో ఉన్న పోలీసులు ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. వెంటనే పోలీసు ఉన్నతాధికారులు రంగ ప్రవేశం చేసి మొబైల్ స్కానింగ్ మిషన్ స్వాధీనం చేసుకోవడంతోపాటు వైద్యురాలు, నర్సును అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈలోగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారికి సమాచారం చేరవేశారు. లింగ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నట్లు ధ్రువీకరించేందుకు డిప్యూటీ డీఎంహెచ్‌ఓతో కూడిన ఒక బృందాన్ని అక్కడికి పంపారు. ఈ బృందం కూడా లింగ నిర్ధారణ పరీక్షలు జరిపినట్లు ధ్రువీకరించారని విశ్వసనీయ సమాచారం. కాగా, ఈ స్కానింగ్ సెంటర్‌పై డిప్యూటీ డీఎంహెచ్‌వో గోపాలరావు ఇంతేజార్ గంజ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వైద్యురాలు డాక్టర్ సబిత, నర్సు మాధవిపై కేసు నమోదు చేసినట్లు ఇంతేజార్‌గంజ్ పోలీసులు తెలిపారు.

శ్యామలచంద్రకు డాక్టరేట్

కేయూ క్యాంపస్, మార్చి 23: ఉస్మానియా యూనివర్సిటీ బయోటెక్నాలజీ విభాగం పరిశోధకురాలు రొక్కల శ్యామలచంద్రకు డాక్టరేట్ లభించింది. ఈ మేరకు శ్యామల చంద్రకు డాక్టరేట్‌ను ప్రకటించినట్లు శనివారం ఓయూ పరీక్షల నియంత్రణాధికారి తెలిపారు. 'ఆ కంప్రెహెన్సివ్ స్టడీ ఆన్‌ద సింథసిస్ ఆఫ్ గమ్ కారయ బయో కంపోసిట్ సిల్వర్ నానోపార్టీకలస్ అండ్ ఇట్స్ బయోలాజికల్ అపికేషన్స్' అనే అంశంపై ఓయూ బయో కెమిస్ట్రీ విభాగం ప్రొఫెసర్ కరుణ. రూపుల పర్యవేక్షణలో శ్యామల చంద్ర డాక్టరేట్ పూర్తిచేశారు. డాక్టరేట్ పొందిన శ్యామల చంద్రను పలువురు అభినందించారు.

మెడికల్ షాపు లైసెన్స్ సస్పెన్షన్

వరంగల్ మెడికల్, మార్చి 23: డ్రగ్స్ అండ్ కాస్మోటిక్ రూల్స్ అతిక్రమించినందుకు కాజీపేట బాపూజీ నగర్‌లోని మెడ్ ప్లస్ లైసెన్సును ఏడు రోజులపాటు సస్పెన్షన్ చేసినట్లు హనుమకొండ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ జె.కిరణ్ కుమార్ శనివారం తెలిపారు. ఒక ఔషధం అమ్మకంపై ఇన్వర్మేషన్ కొనుగోలు బిల్లు, సేల్స్ రిజిస్టర్ వివరాల కోసం ఔషధ నియంత్రణశాఖ నోటీసులు జారీ చేసింది. వివరణ సంతృప్తికరంగా లేకపోవడంతో డ్రగ్ అండ్ కాస్మోటిక్స్ రూల్స్ చట్ట ప్రకారం ఏడురోజులు లైసెన్స్ రద్దు చేసినట్లు ప్రకటించారు.

విజయవంతమైన 3వ వారం



కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15

లక్ష్మీకళ సినిప్లెక్స్ - మూసాపేట్ 2.45pm	ఎంటెక్ పిటీప్లెక్స్ - నారపల్లి 1.40pm
పక్షువుల పర్వం - అమీర్‌పేట్ 4.20pm	మూవీమ్యాక్స్ - మౌలాలి 3.30,9.30
పక్షువుల ప్రిటీమార్ - ఆస్.సి.పురం 10.45pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 1.40pm

GLOBAL CINEMAS LLP



WANTED



★ 24 సం॥రాల విద్యా చరిత్ర గల భారతీయ ప్లేస్కూల్ నర్సరీ - 2 వరకే, ఇందిరమ్మ విగ్రహం జంక్షన్. అడ్మిషన్లు ప్రారంభమైనవి. విభిన్న విశిష్టలతో ఫలమైన పునాది లక్ష్యం. సంప్ర॥ 8801066232 AJW-5839

★ హనుమకొండలో మా సంస్థ నందు పనిచేయుటకు 3 వీలర్ బ్యాడ్జ్ కలిగిన డ్రైవర్ + సప్లై బాయ్ కావలెను. సంప్ర॥ 9666717040, 9390562110 AJW-14210

★ అమృత వృద్ధ అశ్రమంలో పనిచేయుటకు వంట పనిమనిషి కావలెను. వసతి + జీతం ఇవ్వబడును. సంప్ర॥ 9492821341 AJW-177983

★ స్టార్ ఓల్డ్ ఏజ్ హోమ్ కేర్ సర్వీస్ 24 గం॥ వృద్ధులకు, పేషంట్లకు ఇంటి పని, వంట పని మరియు చిన్న పిల్లలను చూసుకొనడానికి వర్కర్లు కావలెను. సంప్ర॥ 9100116067, 9059016067 AJW-5859

★ HNK, ల్యాబ్ ఎంటర్‌ప్రైజెస్ వెయ్యి స్తంభాల గుడి ప్రక్కన Air Coolers & ఫర్నీచర్ షాపులో పని చేయడానికి సేల్స్ గర్ల్స్ & బాయ్స్, సూపర్‌వైజర్, హెల్పర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర॥ 9347881523, 0870-2454889 AJW-159732

★ BS ఇన్‌ఫ్రా డెవలపర్స్ కంపెనీలో పనిచేయుటకు మరియు రిసెప్షనిస్ట్, బిజినెస్ డెవలపర్స్ అసిస్టెంట్ మేనేజర్స్, జనరల్ మేనేజర్స్ (స్త్రీలు/పురుషులు) అర్జెంటుగా కావలెను. VRS వారికి కూడా ప్రాధాన్యత ఇవ్వబడును. సంప్ర॥ సెల్ : 7799777394 AJW-14217

★ SHADOWFAX TECHNOLOGIES PVT LTD, కొరియర్ సంస్థలో పని చేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. ఆకర్షణీయ వేతనం ఇవ్వబడును. సంప్ర॥ 9542212513, 9550555491 AJW-3082

★ ఫోటో అల్బమ్ డిజైనింగ్ వర్క్ వచ్చి స్టూడియోలో పని చేయుటకు స్త్రీలు/పురుషులు కావలెను. శ్రీ సూర్య డిజిటల్ స్టూడియో, హన్మకొండ చౌరస్తా. సెల్ : 9399340444 AJW-5861

★ Wanted Pharmacist, Personal Assistant, Nursing Staff for a reputed Hospital Walk in Interview 25-03-2024. Cont : 7337313271, 9949499959 AJW-14219

★ హాస్పిటల్‌లో పని చేయుటకు రిసెప్షనిస్ట్ మరియు సిస్టమ్ ఆపరేటర్స్ కావలెను. బేబీస్ లైఫ్ హాస్పిటల్, కాకాజీ కాలనీ, హన్మకొండ. Timings : 9am to 8pm Cont : 9989510003 AJW-188005

★ HNK సుబేదారి Main Road సమీపములోగల మ్యారేజ్ బ్యూరోలో పని చేయుటకు స్త్రీలు కావలెను. సంప్ర॥ 9908888777 AJW-188007

WANTED

★ వరంగల్‌లోని ప్రింటింగ్ ప్రెస్ నందు డి.టి.పి. ఆపరేటర్ కావలెను. తెలుగు టైపింగ్ వచ్చి ఉండవలెను. సంప్ర॥ 9966559771 AJW-14219

★ Wanted Teachers to teach Primary English, Science, Social, P.E.T and Warden (Female) Karunya Jyothi High School, NBL. Cont : 8074991901, 8074976276 AJW-159671

★ Wanted Teacher to teach all Subjects Nursary to X Classes. Monterssori High School E/M. More details Cont : 9052875845 AJW-159671

★ శ్రీదేవి హాస్పిటల్‌లో పని చేయుటకు ఫార్మాసిస్ట్‌లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ANM/GNM సిస్టర్స్ మరియు OT అసిస్టెంట్స్ కావలెను. జీతం : రూ॥ 15వేలు. అడ్రస్ : శ్రీదేవి హాస్పిటల్, M.S. రెడ్డికాంప్లెక్స్ వెనుక, కాకాజీ కాలనీ, హన్మకొండ. సెల్ : 8185955888 AJW-3831

EDUCATION / JOBS



TUITIONS

★ EAMCET Short Term Coaching, Tuitions for Diploma, B.Tech Students. Cont : KALESHWARI INSTITUTE OF MATHS & SCIENCE, near MGM Hospital, Warangal. Cell : 9032857572, 8186050481 AJW-159736

శ్రీశైలి బ్యూటీపార్లర్

★ హన్మకొండలోని శ్రీశైలి బ్యూటీపార్లర్‌లో ST మహిళలు & అన్ని వర్గాల మహిళలకు ఉచిత బ్యూటీషియన్ శిక్షణ ఇవ్వబడును. మొదటి 60 మంది మాత్రమే. సంప్ర॥ 9989060668 AJW-159733

EDUCATION

★ తెలంగాణ ఓపెన్ స్కూల్ ద్వారా 10th, ఇంటర్ మహాత్మాగాంధీ యూనివర్సిటీ ద్వారా డిగ్రీ, పీజీ ఏప్రిల్, అక్టోబర్ పరీక్షల్లో 100% పాస్ గ్యారెంటీ పైకో అడ్మిషన్లు కలవు. సెల్:8019383310 AJH-002296

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రమాణించిన క్లెయిములతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

HOUSE/PLOT/ LAND FOR SALE



★ మామునూర్‌లో కుడా లేఅవుట్ రెండు దిశల్లో చౌరస్తా నుండి మరియు జోజీలింగాపురే ఆశ్రమ పాఠశాల పక్కనుండి 800 మీటర్ల దూరంలో పెన్షన్‌పురా దాబాల్ రోడ్డు పై సైట్ ఫేసింగ్ 263, 228 అమ్మకానికై కలదు. సంప్ర॥ 9032111600 AJW-159756

★ KUDA కాలనీ 100 ఫీట్ల రోడ్ SPR School కు దగ్గరలో Stilt Plus 5 ఫ్లోర్స్ అపార్ట్‌మెంట్‌లో గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2 BHK Luxury Flats అమ్మకానికి కలవు. సంప్ర॥ 7660008666, 8309035091 AJW-27483

★ ఉర్సు గుట్ట నుండి కాజీపేట్ వెళ్ళు 150 ఫీట్ల రోడ్ ప్రక్కన భట్టుపల్లి SR Prime School కు ఎదురుగా గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2 BHK Independent Houses అమ్మకానికి కలవు. సంప్ర॥ 7660008666, 8309035091 AJW-27487

★ ములుగు రోడ్ కాకతీయ కెనాల్ క్వార్టర్స్ ములుగుపటి టెంపెల్‌కి దగ్గరలో G+1 తో గల గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న Independent House అమ్మకానికి కలదు. సెల్ : 7660008666, 8309035091 AJW-27485

★ వరంగల్ కాశిబుగ్గ వివేకానంద కాలనీలో 92 గజాల ప్లాటు అమ్మబడును. సంప్రదించండి సెల్ : 8328690818, 9848479978 AJW-177985

★ HNK-HYD మెన్ రోడ్ నుండి 1.2 కి.మీ. దూరంలో జాక్రెంద (ప్రకాశ్‌రెడ్డి పేట)లో రేకుల షెడ్‌లో ఇ.నెం. 24-3-106 (54x51) W/F కో గల 300 చ॥గ ప్లాట్ (150+150) గా కూడ 2 Bits అమ్మబడు. సంప్ర॥ 9849159933 AJW-3598

★ వరంగల్ స్తంభంపల్లిలో 150 చ॥గులు, మరియు నాగేంద్రనగర్‌లో 98 చ॥గులు ఇంటి నెం. 19-12-41/6 ఖాళీ స్థలము అమ్మబడును. సంప్ర॥ 9502208653, 9652432258 కొనేవారు మాత్రమే. AJW-5858

★ నాగేందర్ నగర్ రెవెన్యూ కాలనీలో (సుబేదారి) పూర్తి LRS కలిగిన 328 చ॥గ॥ నివాస స్థలం అమ్మబడును. సంప్ర॥ 9515991452, 9032557551 AJW-159737

★ హన్మకొండ జిల్లా, హసన్‌పర్తి మండలం, వంగపహాడ్ గ్రామ శివారులో 1 ఎకరం 8 గుంటల వ్యవసాయ భూమి అమ్మకానికి గలదు. పట్టా పాస్ పుస్తకంతో పాటు, బావి, దారి సౌకర్యాలు ఉన్నాయి. సంప్ర॥ 9948302608, 9846302051 AJW-159735

★ భీమారం కల్లు మండువా దగ్గర మధురానగర్‌లో W/F 160 చ॥గ॥ 2 BHK, E/N Face, 160 చ॥గ॥ 2 BHK & E/F 120 చ॥గుల 2 BHK అమ్మబడును. సంప్ర॥ 9182693193 AJW-159707

★ శివనగర్ వాల్‌మార్ట్ దగ్గర 105 గజాలు వెస్ట్‌ఫేస్ 30 ఫీట్ల రోడ్ G+2 Size (15x63) గ్రౌండ్ ఫ్లోర్ మరియు 1st ఫ్లోర్ 3 రూమ్స్, 2nd ఫ్లోర్ స్లాబ్ గల ఇల్లు అమ్మబడును. ధర రూ॥66,00,000/- సెల్ : 9963218888 AJW-14219

★ మడికొండ గ్రామంలో 244 గజముల ప్లాటు 'వేపల రూ. 18 లక్షలకు అర్జెంటుగా అమ్మకానికి కలదు. సెల్ : 8793995654 AJH-002153

HOUSE/PLOT/ LAND FOR SALE

★ New Flats 2BHK 930 Sft / 810 Sft. for Sale at 12 Cross near 2nd Lane Postal Colony, Opp : WGL Public School. Cell : 7780698038 AJW-177995

★ GMR Brindawan Apartments లో తూర్పు ఫేసింగ్‌లో, H బ్లాక్‌లోని 3 బ్రెడూం (3BHK) అమ్మబడును. సంప్ర॥ 9849528260, 8989060665, 8143119333 AJW-188002

★ KUDA Layout Plots for Sale Ready to House Construction at Near KITS College, Erragattu Gutta, Ambala Road, Contact : Srikanth : 7013397258, 8328168015 AJW-159730

★ KUDA Layout Plots for Sale Ready to House Construction at Near Gorrekunta, Potharajupally, Warangal. Contact : Srikanth : 7013397258, 8328168015 AJW-159731

★ ఆరేపల్లి NSR మరియు ప్రతిమ హాస్పిటల్‌కు 50 మీటర్ల దూరంలో 150 గ॥ నుండి 1000 గజాల వరకు ప్లాట్లు మరియు ఎకరాలలో గల కమర్షియల్ భూమి అమ్మబడును. సంప్ర॥ 92481141001 AJW-3628

★ హనుమకొండలో మున్సూరుతాపు గోశాల దగ్గర 33 రోడ్ ఫేస్, నార్త్ ఫేస్ గల ఇంటి పర్మిషన్‌తో గల 245 (40X55) చ॥గుల ప్లాట్ అమ్మబడును. సెల్ : 9849140442 AJW-159861

★ హసన్‌పర్తి మండల డీఆర్‌డిఏ ఆఫీసు కాంపౌండ్ వాల్ అనుకొని హనుమకొండ నుండి కరీంనగర్ మేయిన్‌రోడ్ అనుకొని 2 ప్లాట్లు అమ్మమునకు కలవు. 380 గజాలు, 400 గజాలు. సెల్ : 8520961919 AJW-14219

★ HUNTER ROAD, WARANGAL 3BHK FLAT 1970 SFT. 2nd FLOOR, WITH WOOD WORK @YATHIRAJA NILAYAM GENUINE PERSONS CALL : 9490022014/16 AJH-002288

★ వరంగల్ 1st బ్యాంక్ కాలనీ (కొత్తవాడ) లో "3 LUXURIOUS & LAVISH 3-BHK FLATS" అమ్మకానికి కలవు (1st, 2nd & 5th Floor మాత్రమే - ఒక్కోటి 2500 SFT AREA). ఫ్లాట్స్ డెలివరి: APR 2024. Cell : 9393538001 AJW-5848

★ విల్లా హన్మకొండ, హంటర్ రోడ్ శ్రీరామ హిల్స్‌లోని గేటెడ్ కమ్యూనిటీలో 150 చ॥గులలో నిర్మించిన 2767 Sft. @ 6,000/- per Sft. N/F తో కలిగిన విల్లా అమ్మబడును. Ready to Occupy. అదాలత్ నుండి 5 నిమిషంలో Drive దూరంప. Cont : 8121577958 AJW-3597

★ At Waddepalli Rd. Opp. Brundavan Apartment beside Park, approx 800 Sq. Yrds. Open Plot is for Long Lease Suitable for 2 & 4 Wheeler Show Rooms or any Business Gowdons. Cont : 9849234043 AJW-3602

★ ఎల్కతుర్తి వద్ద నుండి బైపాస్ ఓవర్ బ్రిడ్జ్ దిగిన వెంటనే కుడి ప్రక్కన సర్వీస్‌రోడ్డు నుండి 30 ఫీట్ల రోడ్డు కలదు. ఈ రోడ్డును అనుకొని తూర్పు ఫేస్ గల 200 గజముల ప్లాటు అమ్మబడును కలదు. LRS కట్టిన ప్లాటు. సెల్ : 9849624814 AJW-14219

★ వడ్డేపల్లి filter bed లో 2200 Sq. Yrds Open Plot for sale Contact Cell : 9395320860, 9849033045, 7893490117 AJM-11610

TO-LET



LEASE / RENT

★ Revenue Colony - II (Postal Cly.) లో 300 చ॥గ॥లతో 8 రూములు గల ఇల్లు కిరాయికి ఇవ్వబడును. Suitable for Pvt. Office, School or Hostel. Cont : 9704643424, 9440200141 AJW-3603

TO-LET

★ గోపాల్‌పూర్ రోడ్, మాధవనగర్ కాలనీ, రోడ్ నెం.3 Ground Floor లో 2 BHK + Dining with Cubboords తో గలది కిరాయికి ఇవ్వబడును. సం.ప్ర.॥ 9866514555, 9110372552 AJW-188006

TO-LET

★ REC పెట్రోల్ పంప్ (కాలాగార్డెన్ ఎదురుగా) మెయిన్ రోడ్‌లో 1780 చ॥అ॥ విస్తీర్ణంలో గ్రౌండ్ ఫ్లోర్ బిల్డింగ్ మరియు 3000 చ॥అ॥ విస్తీర్ణంలో గల వర్క్‌షాప్ పూర్తి కవరేజ్ షెడ్‌తో టూవీలర్స్, ఫోర్‌వీలర్స్ షోరూంలకు, వ్యాపార సంస్థలకు కిరాయికి ఇవ్వబడును. సంప్ర.॥ 9704445770, 8897678810 AJW-159726

తలంబ్రాలు



పద్మశాలి మ్యారేజ్ బ్యూరో

★ దేశ విదేశీ సంబంధాలు డాక్టర్లు, ఇంజనీర్లు, ప్రభుత్వ, ప్రైవేటు మొదలిరిండవ సంబంధాలకు సంప్రదించండి L.N. స్వామి, A1 మటన్ షాపు పైన కుమార్‌పల్లి, హన్మకొండ. సెల్ : 9849446791 AJW-177828

వధువు కావలెను

★ వధువు కావలెను. (Nethakani) Caste No Bar/33Y/5'6/Well Educate Pvt.Employee/ Handsome Salaried వరుడికి వధువు కావలెను. నో బ్రోకర్స్. సం.ప్ర॥ 9553182182 AJW-188003

ఆరోగ్య జ్యోతి



FREE DENTAL CHECKUP

★ వార్షికోత్సవ సందర్భంగా ఉచిత దంత వైద్య శిబిరం, 20-03-2024 నుండి 22-03-2024 వరకు. సంప్ర॥ చరణ్ డెంటల్ కేర్, హన్మకొండ. 9063344400 AJW-177999

3+2 స్కీం కలదు

మినరల్ వాటర్ మిషన్స్ (R.O.)

★ హాస్టల్‌లకు, పరిశ్రమలకు, గ్రామాలకు, కూల్ మిషన్స్, వాటర్ ప్లాంట్ మిషన్స్ (R.O) లభించును. కెమికల్స్, ఫిల్టర్, etc., సంప్ర॥ K.K.ఆక్వా, సెల్ : 7306888555, 8121026555 AJW-1177979

హోటల్ అమ్మబడును

★ హన్మకొండలో మంచి రన్నింగ్‌లో ఉన్న టిఫిన్ సెంటర్ షట్టర్ & హోటల్ సామాగ్రి గ్రైండర్, ఫ్రిజ్, మిక్సీ, చర్చీలు, గ్యాస్‌స్టవ్, కోపుదబండి, కిరాణా సామానుతో పాటు అమ్మబడును. Cont : 9440178673, 8303369280 AJW-188004

CHANGE OF NAME

★ I, SUNIL KUMAR TUMMALA (Old Name), H.No. 1-8-243, Balasamudram, Hanumakonda, T.S., have Changed my Name from SUNIL KUMAR TUMMALA to SUNIL REDDY THUMMALA (New Name), S/o. SATCHIDANANDA REDDY THUMMALA in all my Records. AJW-159734

CHANGE OF NAME

★ I, SACHIDOODA REDDY TUMMALA (Old Name), H.No. 1-8-243, Balasamudram, Hanumakonda, T.S., have Changed my Name from SACHIDOODA REDDY TUMMALA to SATCHIDANANDA REDDY THUMMALA (New Name), S/o. MADHAV REDDY THUMMALA in all my Records. AJW-159734

CHANGE OF NAME

★ I, VEDANTA VENKATA RAMANA KUMAR S/o. VEDANTA SRINIVASA MOORTHY (Old Name) H.No.2-4-1247/522, 5th Floor, Vidathri Nilayam, Gandhi Nagar, Hanumakonda City & Dist - 506001, T.S. have changed my name as VEDANTAM VENKATA RAMANA KUMAR S/o. VEDANTAM SRINIVASA MOORTHY (New Name) for all Purposes. AJW-5855

CHANGE OF NAME

★ I, VEDANTA VASTALA DEVI W/O. VEDANTA VENKATA RAMANA KUMAR (Old Name) H.No.2-4-1247/522, 5th Floor, Vidathri Nilayam, Gandhi Nagar, Hanumakonda City & Dist - 506001, T.S. have changed my name as VEDANTAM VATSALA DEVI, W/o. VEDANTAM VENKATA RAMANA KUMAR (New Name) for all Purposes. AJW-5855

అమ్మబడును / కొనబడును

★ మీరు ప్లాట్లు / అపార్ట్‌మెంట్లు / ఇండ్లు అమ్మాలనుకుంటున్నారా / ఎక్కడైనా కొనాలనుకుంటున్నారా ఈ నెంబర్‌కు సంప్రదించండి : రామారావు, 9866722861, వరంగల్. AJW-177823

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ 9985400013, 8978510273
వరంగల్ 9985406150, 9985408173
జనగామ 9866431354
మహబూబాబాద్ 9985418040
తొర్రూర్ 9985418040
నర్సంపేట 9985418040
భూపాలపల్లి 9985401232
పరకాల 9985401232

'కానిస్టేబుళ్ల సస్పెన్షన్' హర్షనీయం

కేసముద్రం, మార్చి 23 : కేసముద్రంలో ఇటీవలె ఇసుక ట్రాక్టర్ డ్రైవర్‌పై అనుచితంగా వ్యవహరించిన ఇద్దరు కానిస్టేబుళ్లను ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్ సస్పెండ్ చేయడం హర్షనీయమని జాతీయ మానవ హక్కుల న్యాయసేవా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ అన్నారు. కేసముద్రంలో శనివారం ఆయన విడుదల చేసిన ఒక ప్రకటనలో చట్టం ముందు అందరూ సమానమేనని ఈ చర్య ద్వారా వెల్లడవుతోందని అన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

● అదనపు జూనియర్ సివిల్ జడ్జీ తిరుపతి

కేసముద్రం, మార్చి23 : చట్టాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండి వాటికి లోబడే ప్రవర్తించాలని అదనపు జూనియర్ సివిల్ జడ్జీ తిరుపతి అన్నారు. తాళ్లపూసపల్లిలో శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆయన హాజరై బాల్యవివాహాలు, అసాంఘిక కార్యకలాపాలు, రోడ్డు భద్రత, పోక్సోచట్టం, కుటుంబ సమస్యలు, ఇతర నేరాల సెక్షన్లు, వాటికి సంబంధించిన శిక్షలపై అవగాహన కల్పించారు. బాధితులు న్యాయసహాయం కోసం న్యాయ సేవాధికార సంస్థను ఆశ్రయించి ఉచితంగా న్యాయవాదిని నియమించుకొని న్యాయాన్ని పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ దాసరి నాగేశ్వర్‌రావు, కేసముద్రం ఎస్‌ఐ వంశీధర్, పీసీలు సత్యనారాయణ, నరేందర్ పాల్గొన్నారు.

ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్

● ఒకరిపై కేసు నమోదు

కేసముద్రం, మార్చి23 : మండలంలోని వెంకటగిరి శివారు వట్టివాగులోంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను శనివారం సీజ్ చేసినట్లు ఆర్‌ఐ బాబు తెలిపారు. ఉదయం వట్టివాగులోంచి ఇసుకను తోడుకొని వస్తుండగా గ్రామంలో పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. రెవెన్యూ అధికారుల ఫిర్యాదు మేరకు అదే గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమాని, డ్రైవర్ అయిన భూక్య శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ వంశీధర్ తెలిపారు. ఆర్‌ఐతో పాటు ఏఆర్‌ఐ సౌజన్య, వీఆర్‌ఏలు నరేందర్, ప్రశాంత్ ఉన్నారు.



తొర్రూరులో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న బీజేపీ నేతలు



మహబూబాబాద్ అంబేద్కర్ సెంటర్‌లో భగత్‌సింగ్ ఫ్లెక్సీ వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాసంఘాల నాయకులు



కురవిలో భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళ్లర్పిస్తున్న సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి

జిల్లా వ్యాప్తంగా భగత్‌సింగ్ వర్ధంతి

● విగ్రహాలకు, చిత్రపటాల వద్ద నివాళులు

మహబూబాబాద్‌టౌన్, మార్చి23 : జిల్లా వ్యాప్తంగా విప్లవవీరుడు భగత్‌సింగ్ వర్ధంతిని శనివారం నిర్వహించారు. జిల్లా కేంద్రంతోపాటు మండలకేంద్రాల్లో ఆయన విగ్రహాలు, చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. మానుకోటలో భగత్‌సింగ్ స్టడీసర్కిల్ ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ సమీపంలోని భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్టడీ సర్కిల్ అధ్యక్షుడు కళ్లెం వీరారెడ్డి మాట్లాడారు. రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్య కబంధహస్తాలనుంచి దేశ విముక్తి కోసం ఉరికొయ్యను ముద్దాడి తన ప్రాణాన్ని విడిచిన విప్లవ వేగుచుక్క భగత్‌సింగ్, రాజ్‌గురుసుఖదేవ్ అని చెప్పారు. వారిత్యాగాల ఫలితంగానే స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తున్నామని వారి ఆశయ సాధన కోసం యువత పాటుపడాలని కోరారు. గౌరవ అధ్యక్షుడు సోమ గోవర్ధన్, కొమిరే ఉప్పలయ్య, తండా సదానందం, సోమ సైదులురెడ్డి, గొర్రె శ్రీనివాస్, కాపరబోయిన శ్రీనివాస్, మాలోతు బాపుసింగ్, డి.అశోక్, రవిప్రసాద్, వీరన్న, గోపి పాల్గొన్నారు.

● జిల్లా కేంద్రంలోని అంబేద్కర్‌సెంటర్ వద్ద గిరిజన సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ మాట్లాడారు. పరాయిపాలన నుంచి భారత్‌ను విముక్తి చేసేందుకు చిన్నవయసులో భగత్‌సింగ్ తన ప్రాణాలర్పించారని చెప్పారు. ప్రజాసంఘాల నాయకులు దుడ్డెల రాంమూర్తి, బోడ రమేష్, అయోధ్య రామయ్య, వాసం ఆనంద్, ఎన్.రాజమణి, మోహన్, బెజ్జం ఐలేష్, పోలెపాక వెంకన్న, దాసరి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

● జమాండ్లపల్లి ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం గుగులోతు కిషన్‌నాయక్ నేతృత్వంలో భగత్‌సింగ్‌కు నివాళులర్పించారు. హైస్కూల్ హెచ్‌ఎం సమ్మెట వెంకటేశ్వర్లు, ఎంపీపీఎస్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ డి.ఉమా, ఉపాధ్యాయులు బ్రహ్మం, ప్రభావతిదేవి, మహేష్, మంజుల పాల్గొన్నారు.

● పట్టణంలోని ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బొట్ల గౌతమ్, చిత్తారి సోమయ్య, అభిషేక్, రామ్‌చరణ్, జగదీష్, రాంలాల్, సాయికుమార్, మధు, విష్ణుకుమార్, రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఫైండ్ల యాకయ్య పాల్గొన్నారు.

● ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ సమీపంలోని భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేశారు. సంఘం ఇల్లా కన్వీనర్ పట్ల మధు, గంధసిరి జ్యోతిబసు, వీరేందర్, మహేష్, వినయ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

వివిధ మండలాల్లో..

● నర్సింహులపేట మండల కేంద్రంలోని బాలుర వసతి గృహంలో పీడీఎస్‌యూ జిల్లా నాయకుల గొడిశాల మనోజ్ అధ్వర్యంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు.

● కొత్తగూడలో ఎన్డీ ఆధ్వర్యంలో చిత్రపటం వద్ద నివాళ్లర్పించారు. జిల్లా నాయకులు బూర్క వెంకటయ్య, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీశైలం, పీవోడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు నర్సక్క, ఎన్డీ నాయకులు మంగన్న, లక్ష్మన్న, వెంకన్న, నారాయణ రెడ్డి, స్వప్న, ప్రదీప్ పాల్గొన్నారు.

● నెల్లికుదురులో పీవైఎల్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇరుగు అనిల్, గణేష్, స్టాలిన్, రోహిత్, రాజు, బన్నీ, మహేష్ పాల్గొన్నారు.

● ఎంసీపీఐ(యూ) ఆధ్వర్యంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న, మండల కార్యదర్శి ఎస్‌కె.సలీం, బీసీ జాక్ మండల కోకన్వీనర్ శ్యామల నర్సయ్య, సముద్రాల మల్లయ్య, గంద్రకోటి యాకన్న, జాటోతు బిచ్యానాయక్ పాల్గొన్నారు.

● కురవిలో సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన భగత్‌సింగ్ వర్ధంతిలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి, మండల కార్యదర్శి కర్నం రాజన్న, తురక రమేష్, దూదికట్ల సారయ్య, నిలుగొండ నాగేశ్వర్‌రావు, బొల్లం అనిల్, విజయ్, వీరన్న పాల్గొన్నారు.

● తొర్రూరులో బీజేపీ, పీవైఎల్, పీడీఎస్‌యూ. వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేర్వేరుగా భగత్‌సింగ్ వర్ధంతిని నిర్వహించారు. బీజేపీ అర్బన్ అధ్యక్షుడు రవిబాబు, పులేందర్, అనిల్, సంతోష్, యాకయ్య, వీరన్న, ప్రశాంత్ పాల్గొన్నారు.

కేంద్రం తీరుపై భగ్గుమన్న వామపక్షాలు

● అంబేద్కర్ సెంటర్‌లో సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన

మహబూబాబాద్ టౌన్, మార్చి 23 : దేశవ్యాప్తంగా ఇండియా కూటమి, ప్రతిపక్ష నేతలపై కేంద్రం తీరును నిరసిస్తూ వామపక్ష పార్టీలు వేర్వేరుగా ఆందోళనలు చేశాయి. జిల్లా కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేయగా, సీపీఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్‌లో ఆందోళన చేపట్టారు. జిల్లా కేంద్రంలోని వివేకానందసెంటర్‌లో సీపీఎం ఆధ్వర్యంలో శనివారం కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడారు. దేశంలో ప్రతిపక్ష నేతలే లక్ష్యంగా ప్రధాని మోదీ కేంద్ర సంస్థలచే దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఫ్లోర్ లీడర్ సూర్నపు సోమయ్య, పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాంనాయక్, అల్లి శ్రీనివాస్‌రెడ్డి, రావుల రాజు, కె.నాగన్న, తోట శ్రీనివాస్, బుర్గుల లక్ష్మణ్, బానోత్ బాబు, మోతీలాల్, ప్రకాశ్, భూక్య శ్రీను, వీరేష్, రాజేష్ పాల్గొన్నారు.



మానుకోట అంబేద్కర్ సెంటర్‌లో ఆందోళన చేస్తున్న సీపీఐ నాయకులు

● మహబూబాబాద్ అంబేద్కర్ సెంటర్‌లో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, కాంగ్రెస్ అకౌంట్ల నిలుపుదల, ప్రతిపక్షాలపై బీజేపీ అనుసరిస్తున్న విధానాలను నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారధి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రతిపక్ష ఇండియా కూటమి నేతలపై దేశవ్యాప్తంగా దాడులు చేయిస్తూ అరెస్టులు చేయిస్తుందని విమర్శించారు. ప్రధాని మోదీ ఓటమి భయంతోనే రాష్ట్రాల్లో ఈడీ సంస్థలతో దాడులు చేయిస్తూ మొన్న జార్ఖండ్‌లో సీఎం సోరెన్, నిన్నఢిల్లీలో సీఎం కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారని చెప్పారు.

ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారథిరెడ్డి, పెరుగుకుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మేక వీరన్న, ఎమ్డీ.ఫాతిమా, మాలోతు రవీందర్, మంద శంకర్, భాగ్యలక్ష్మి, శ్రీను, దిలీప్, శ్యాంప్రసాద్, రమేష్, రాగం మల్లయ్య, రవి, విజయ్, గంగ, శ్రీను, రాము, లక్ష్మణ్‌పామార్, ఇమాం పాల్గొన్నారు.

మట్టేవాడ శివారులో అడవికి నిప్పు



మట్టేవాడ అగ్నికి ఆహుతి అవుతున్న చెట్లు

గూడూరు, మార్చి 23 : అటవీ ప్రాంతాల్లో అగ్నిప్రమాదాల కారణంగా వాతావరణ సమతుల్యత దెబ్బతినడంతో పాటు అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. తాజాగా గూడూరు అటవీశాఖ రేంజ్ పరిధిలో శుక్రవారం అర్ధరాత్రి ఊట్ల, మట్టేవాడ శివార్లలో గుర్తుతెలియని వ్యక్తులు అటవికి నిప్పంటించడంతో విలువైన వృక్షసంపద కాలి బూడిదైంది. రేంజ్ పరిధిలో ఒక్క మట్టేవాడ యూనిట్ మాత్రమే తునికాకు సేకరణకు టెండర్ పూర్తయింది. ఈ క్రమంలో సదరు కాంట్రాక్టర్ కొమ్మ కొట్టించే కార్యక్రమాన్ని నిర్వహించాల్సి ఉంటుంది. తాజాగా గుర్తు తెలియని వ్యక్తులు అటవికి నిప్పుపెట్టి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఈ విషయంపై గూడూరు అటవీశాఖ రేంజ్ అధికారి సురేష్‌ను వివరణ కోరగా అటవీశాఖ సిబ్బంది గ్రామాల్లో పశువుల కాపరులకు వ్యవసాయదారులకు వేసవిలో అగ్నిప్రమాదాలు సంభవించకుండా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు సమాచారం ఇస్తున్నారు. కానీ.. మంటలను అదుపు చేయడానికి ప్రజల నుంచి సహకారం కొరవడిందని వివరణ ఇచ్చారు. అగ్నిప్రమాదాలు తగ్గాలంటే ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు. తునికాకు సేకరణ కొమ్మ కొట్టించే కార్యక్రమం చేపటే కానీ నిప్పు మాత్రం పెట్టొద్దని పేర్కొన్నారు.

గందరగోళం.!

(5వ పేజీ తరువాయి)

ప్రజలు 20 కిలోమీటర్ల మేర ప్రయాణించి కొత్తగూడకు రావాల్సిందే!

గంగారం మండలకేంద్రంలో పోలీస్‌స్టేషన్ కోసం స్థలాన్ని కేటాయించారు. భవనాన్ని నిర్మించాల్సి ఉంది. ఇక ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన సీరోలు, ఇనుగుర్తి మండలాల్లో పరిశీలిస్తే సీరోలులో గతంలో పోలీస్‌స్టేషన్ ఉండగా ఇనుగుర్తిలో మాత్రం ఇప్పటి వరకు పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేయలేదు. ఆ మండల పరిధి గ్రామాలన్ని ఇటు నెల్లికుదురు, అటు కేసముద్రం పీఎస్‌ల పరిధిలోనే కొనసాగుతున్నాయి. ఏ మండలంలోని గ్రామాలు ఆ మండలం పోలీస్‌స్టేషన్ పరిధిలోకి చేర్చేలా పోలీస్ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇక నూతనంగా ఏర్పాటైన మండలాల్లో పోలీస్‌స్టేషన్‌లకు భవనాలను నిర్మించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

'విధిగా పౌష్టికాహారం అందించాలి'



పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న సీడీపీవో హైమవతి

తొర్రూరు రూరల్, మార్చి 23 : అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలింతలు, గర్భిణులకు విధిగా పౌష్టికాహారం అందించాలని సీడీపీవో హైమవతి అన్నారు. శనివారం మండలంలోని అమ్మాపురంలో సాముహిక గర్భిణులకు, బాలింతలకు పోషక పదార్థాలపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ చిన్ననాటి నుంచి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాలు అందించే సేవలను గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జలగం సునీత, అంగన్‌వాడీ టీచర్లు శైలజ, పద్మ, జ్యోతి పాల్గొన్నారు.

చిరుధాన్యాలతోనే గర్భిణులకు ఆరోగ్యం

గార్ల మార్చి23 : చిరు ధాన్యాలతోనే గర్భిణులు, బాలింతలకు మేరుగైనఆరోగ్యం చేకురుతుందని మహబూబాబాద్ జిల్లా డీడబ్ల్యూవో విజయలక్ష్మి అన్నారు. శనివారం స్థానిక రైతువేదిక మందిరంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గర్భిణీ మహిళలకు, బాలింతలకు శక్తినిచ్చే పోషక విలువలతో కూడిన చిరుధాన్యాల ప్రదర్శన నిర్వహించి, అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ డోర్నకల్ సీడీపీవో ఎల్లమ్మ, సూపర్‌వైజర్లు సంపూర్ణ, గోపమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు క్రిష్ణావేణి, పద్మ, దుర్గా, నాగమణి, దేవి, బాజీ పాల్గొన్నారు.

క్విజ్‌లో డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

మరిపెడ, మార్చి23 : ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయి క్విజ్ పోటీల్లో మరిపెడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినులు పాల్గొని, ప్రతిభ చాటి తృతీయ బహుమతి గెలుపొందినట్లు ప్రిన్సిపాల్ ఎ.కవిత శనివారం తెలిపారు. వర్ధన్నపేటలోని అక్షుడి డిగ్రీ కళాశాలలో ఈనెల 22న కాకతీయ యూనివర్సిటీ వారు నిర్వహించగా మరిపెడ డిగ్రీ కళాశాల నుంచి గ్రీష్మికమైనా, ప్రత్యూష పాల్గొని ప్రతిభ చాటారు. ఈ విద్యార్థినులను ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సహచర విద్యార్థులు అభినందించారు.

తాగునీటి ఎద్దడిని నివారించాలి : సీపీఎం

మరిపెడ, మార్చి 23 : తాగునీటి ఎద్దడి నివారణకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి దుండి వీరన్న అన్నారు. శనివారం ఆయన మరిపెడలోని సీపీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మండల వ్యాప్తంగా 44జీపీలు, మరిపెడ మునిసిపాలిటీలో 15వార్డులు ఉండగా, ప్రజలు ఇప్పటి నుంచే తాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టకపోవడంపై ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు పల్లెల్లో తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

'బోర్లను మరమ్మతులు చేయించాలి'

డోర్నకల్, మార్చి23 : గ్రామాలలో వేసవి కాలం సమీపిస్తున్నందున తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్ అన్నారు. శనివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసరావు అధ్యక్షతన తాగునీటి ఎద్దడి నివారణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్ మాట్లాడారు. వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణ కోసం ప్రభుత్వం రూ.4.92 కోట్లు నిధులు మంజూరు చేసిందని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు పాడైన బోర్లను మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలన్నారు. అలాగే మంచినీటి బావులను గుర్తించి అవసరం ఉంటే కొత్తగా పైపులైన్ వేసి, తాగునీటి అందించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మంత్రి తుమ్మలను మర్యాదపూర్వకంగా కలిసిన నూకల

మరిపెడ రూరల్, మార్చి 23 : ఖమ్మం జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మరిపెడ మండల పురుషోత్తమాయగూడెంకు చెందిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు నూకల నరేష్‌రెడ్డి మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మర్యాద పూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛాన్ని శనివారం అందజేశారు. ఇటీవల నూకల బీఆర్‌ఎస్‌ను వీడి సీఎం రేవంత్‌రెడ్డిఆధ్వర్యంలో మంత్రి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం డోర్నకల్ నియోజకవర్గ రాజకీయాలపై చర్చ జరిపినట్లు చెప్పారు.

పెద్దవంగర ఎంపీపీపై నెగ్గిన అవిశ్వాసం



ఎంపీపీపై అవిశ్వాసానికి అనుకులంగా చేతులెత్తిన ఎంపీటీసీలు



వివరాలను వెల్లడిస్తున్న తొర్రూరు ఆర్డీవో, ప్రిసైడింగ్ అధికారి నరసింహారావు

పెద్దవంగర, మార్చి23 : పెద్దవంగర ఎంపీపీ ఈదురు రాజేశ్వరిపై ఎంపీటీసీలు పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గినట్లు తొర్రూరు ఆర్డీవో, ప్రిసైడింగ్ అధికారి జి.నరసింహారావు తెలిపారు. ఈనెల 5న ఆరుగురు ఎంపీటీసీలు ఎంపీపీపై అవిశ్వాస తీర్మానాన్ని ఆర్డీవో కార్యాలయంలో అందజేశారు. ఈ నేపథ్యంలోకలెక్టర్ ఆదేశాల మేరకు నరసింహారావు ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఉదయం 11 గంటలకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఎంపీపీపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. 9 మంది ఎంపీటీసీలు ఉండగా అందులో పెద్దవంగర ఎంపీటీసీ సొంత కారణాలతో రాజీనామా చేశాడు. 8 మంది ఎంపీటీసీలలో కాంగ్రెస్ వైస్ ఎంపీపీ బొమ్మరబోయిన కల్పన, ఎంపీటీసీలు బానోతు రవీందర్, ఎర్ర సబిత, బానోతు విజయ, ఈరెంటి అనురాధ, మెట్టు సౌజన్య అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా చేతులెత్తగా, మిగిలిన ఇద్దరు ఎంపీటీసీలు హాజరుకాకపోవడంతో ఎంపీపీ ఈదురు రాజేశ్వరిపై అవిశ్వాసం నెగ్గినట్లు ఆర్డీవో ప్రకటించారు. అవిశ్వాస తీర్మాన నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేసి ఎంపీపీ ఎన్నికపై త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తొర్రూరు సీఐ టి.సంజీవ నేతృత్వంలో ఎస్సైలు బానోతు మహేష్, పిల్లల రాజు ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశారు. తహసీల్దార్ వీరగంటి మహేందర్, ఎంపీడీవో వేణుమాధవ్, ఎంపీవో సత్యనారాయణ ఉన్నారు.

ఓటుహక్కు వినియోగించుకోవాలి : ఎస్పీ

● ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్



కొత్తగూడలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

కొత్తగూడ, మార్చి23 : ఎన్నికల్లో ప్రజలు ధైర్యంగా, స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని, ప్రశాంతమైన వాతవరణంలో ఎన్నికలను నిర్వహించాలని ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్ సూచించారు. ప్రజలు తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు వారికి భరోసా, భద్రత కల్పిస్తూ కొత్తగూడలో శనివారం పోలీసులు, సీఆర్పీఎఫ్ బలగాలు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎవరైనా అల్లర్లు సృష్టించాలని చూస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమంగా డబ్బు, మద్యం, గంజాయి అక్రమరవాణాను అరికట్టేందుకు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాల తనికీలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ ఎన్ తిరుపతిరావు, సీఐ బాబురావు, ఎస్సై దిలీప్, పోలీసులు పాల్గొన్నారు.

క్రీడలు ఉల్లాసాన్నిస్తాయి..

● గంగారం : క్రీడలు ఉల్లాసాన్నిస్తాయని ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ అన్నారు. కొత్తగూడలోని గంగారం పోలీస్‌స్టేషన్ తనిఖీ చేసిన అనంతరం గంగారం మండలాన్ని ద్విచక్రవాహనాలపై పర్యటించారు. అనంతరం తిరుమలగండిలో కొమరం భీంయూత్ అసోషియేషన్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలలో పాల్గొని కాసేపు క్రికెట్ ఆడారు. అనంతరం యువకులతో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో దట్టమైన అడవుల నడుమనున్న గంగారం మండలంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై నిఘా ఉంచాలని పోలీసులకు సూచించారు. డీఎస్పీ ఎన్.తిరుపతిరావు, గూడూరు సీఐ బాబూరావు, గంగారం ఎస్‌ఐ రవికుమార్ పాల్గొన్నారు.

ఘనంగా గోపయ్యస్వామి, లక్ష్మీ తిరుపతాంబల కల్యాణోత్సవం



మంగళసూత్రం చూపుతున్న అర్చకుడు

నర్సింహులపేట, మార్చి 23 : మండల కేంద్రం శివారులో కొలువుదీరిన గోపయ్య స్వామి, సహిత లక్ష్మీ తిరుపతాంబల కల్యాణోత్సవం శనివారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. అర్చకుడు శ్రీకాంత్, ప్రధాన అర్చకుడు బ్రహ్మర్షి మహేష్ ఆధ్వర్యంలో అర్చక బృందం హోమ కార్యక్రమం నిర్వహించి, గణపతి, కుంకుమ ప్రత్యేక పూజలు చేశారు. ప్రతీ సంవత్సరంలాగే గ్రామంలో తలంబ్రాల బియ్యం పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం ఫాల్గుణ శుద్ధ త్రయోదశి రోజున స్వామివారి ఉత్సవ విగ్రహాలకు కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిపించారు. తొర్రూరు, మరిపెడ, నెల్లికుదురు, కురవి, నల్గొండ, ఖమ్మం జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు సమర్పించారు. డోర్నకల్ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్ దంపతులు, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినుకల రమేశ్, ఆలయం చైర్మన్ సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బండ భిక్షంరెడ్డి, కొత్త రవీందర్‌రెడ్డి, ఎస్సై సతీష్, కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోతు దస్రూనాయక్ పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

నర్సింహులపేట : మండల కేంద్రం శివారు ఇంద్రకీలాద్రి పర్వతంపై కొలువు దీరిని వేంకటేశ్వరస్వామి సహిత అలివేలు, మంగ బ్రహ్మోత్సవాలు ఫాల్గుణ, త్రయోదశి శనివారం రాత్రి 9 గంటలు వైభవంగా ప్రారంభమయ్యాయి. వరంగల్ జడ్పీ మాజీ చైర్మన్ మేరుగు సత్యనారాయణగౌడ్ దంపతులు స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అర్చకులు శ్రీనందనాచార్యులు, శ్రీకాంతచార్యులు, కుమారచార్యుల పర్యవేక్షణలో తొలక్యం, ప్రబంధకాలంతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ధర్మకర్తల మండలి చైర్మన్ కాలసాని వెంకట్‌రెడ్డి, ఈవో, జూనియర్ అసిస్టెంట్ మార్క శేఖర్, సర్పంచ్ రజిత రాంరెడ్డి, టీఆర్‌ఎస్ శ్రేణులు, అర్చక బృదం, ఆలయం సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తకొండ దేవాలయానికి తరలిన స్వాములు

కురవి, మార్చి 23 : కురవి శ్రీవీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని 20 మంది స్వాములు వీరభద్రస్వామి మాలధరించారు. కురవి శ్రీవీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు ముగియడంతో మాలధరించిన స్వాములు శనివారం వీరభద్రస్వామి దేవాలయంలో ఇరుముడులు ధరించి, కొత్తకొండ వీరభద్రస్వామి దేవాలయంలో సమర్పించేందుకు బయలు దేరారు. ఈ కార్యక్రమంలో సంగెం నాగరాజు, అంగడి నర్సయ్య, కోనేటి వీరన్న, కన్నె గురుమూర్తి, వెంకన్న, లక్ష్మణ్, నర్సయ్య, లిం గన్న, వెంకటేష్, మామిడాల వెంకటేష్, కర్నం ప్రసాద్, మోహన్, రంగ, కలగూర నాగరాజు, ఉపేందర్, భవాని పాల్గొన్నారు.

బీజేపీ అర్బన్ కార్యదర్శిగా చంద్రశేఖర్



తొర్రూరు, మార్చి 23 : భారతీయ జనతా పార్టీ మునిసిపల్ అర్బన్ కార్యదర్శిగా మూల చంద్రశేఖర్‌ను నియమించినట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎ.వెంకటేశ్వర్ రావు శనివారం ఒక ప్రటకనలో తెలిపారు. డివిజన్ కేంద్రానికి చెందిన చంద్రశేఖర్ గత 15 ఏళ్లుగా పార్టీలో వివిధ హోదాల్లో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేశాడని, బూత్ కన్వీనర్‌గా, బీజేవైఎం నాయకుడిగా, ఓబీసీ మోర్చా జిల్లా సభ్యుడిగా సేవలు అందించాడని తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ఇనుగుర్తి, మార్చి 23 : ఇనుగుర్తి గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ సింగిరెడ్డి శివ శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన శివ కుటుంబసభ్యులకు స్నేహితులు, గ్రామస్తులు కలిసి రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, ఎంపీటీసీ పింగిలి రజితశ్రీనివాస్, యాదగిరి, గుజ్జునూరి బాబురావు, సందీప్, పాషా, రమేష్ పాల్గొన్నారు.

క్షయవ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

● డీఎంఅండ్‌హెచ్‌వో కళావతిబాయి

నెహ్రూసెంటర్, మార్చి 23 : క్షయవ్యాధి నిర్మూలనకు అందరు కృషి చేయాల్సిన అవసరం ఉందని డీఎంఅండ్‌హెచ్‌వో కళావతిబాయి అన్నారు. జిల్లా కేంద్రంలోని డీఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్షయవ్యాధి లక్షణాలు.. నివారణ, చికిత్సపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మంగళ, గురువారం నిర్వహించే ఆరోగ్య మహిళ కార్యక్రమాల్లో మహిళలకు ఒక ఊపిరితిత్తుకు వచ్చే క్షయవ్యాధి కాకుండా శరీరంలోని ఏ భాగానికైన వ్యాధి సోకే అవకాశం ఉందన్నారు. ఈ వ్యాధిపై మహిళలను అప్రమత్తం చేయాలన్నారు. డాక్టర్ మురళీధర్, నాగేశ్వర్‌రావు, ఉపవైద్యాధికారి అంబరీష, సుధీర్‌రెడ్డి, విజయ్‌కుమార్, శ్రావన్‌కుమార్, ప్రసాద్, రవీందర్‌రావు, సీహెచ్.కృష్ణార్జున్‌రావు, కావెటి మంగమ్మ, రాజు, మహేందర్, పురుషోత్తం, శ్రీనివాస్, అశోక్, రుక్మోద్దీన్, సౌమిత్, రాజ్‌కుమార్, అరుణ్, మనోహర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

దడువాయిల సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్ అగ్రికల్చర్, మార్చి 23 : రాష్ట్రంలో వ్యవసాయ మార్కెట్ల పరిధిలో పనిచేసే దడువాయిల సంఘం సమస్యలను పరిష్కరించాలని మహబూబాబాద్ మార్కెట్‌కు చెందిన రాష్ట్ర దడువాయి సంఘం అధ్యక్షులు సురేందర్‌రెడ్డి కోరారు. శనివారం హైదరాబాద్‌లో మార్కెటింగ్‌శాఖ కమిషనర్ లక్ష్మిబాయిని కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం కార్యదర్శి రవికుమార్, అశోక్, దేవేందర్, కృష్ణ, వీరన్న పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణం కోసమే ఫ్లాగ్‌మార్చ్

● డీఎస్పీ తిరుపతిరావు

గూడూరు, మార్చి 23 : ప్రశాంతతమైన వాతావరణంలో ప్రజలు తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు అన్నారు. గూడూరులో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గూడూరు పురవీధుల గుండా శనివారం ఫ్లాగ్‌మార్చ్ కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎస్పీ తిరుపతిరావు మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ప్రశాంతతమైన వాతావరణం కల్పించేందుకు కేంద్రబలగాల ఆధ్వర్యంలో మండల కేంద్రాల్లో ఫ్లాగ్‌మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు సీఐ బాబురావు, ఎస్సైలు సీహెచ్.నగేష్, దిలీప్ పాల్గొన్నారు.

కిషన్‌రెడ్డిని కలిసిన సుధీర్‌రెడ్డి

గూడూరు, మార్చి 23 : మండలంలోని మదనాపురంలో ఏప్రిల్ 1 నుంచి 4 వరకు నిర్వహించే వేంకటేశ్వరస్వామి నూతన దేవాలయం, గోశాల, గ్రామదేవతల విగ్రహాల ప్రతిష్ఠాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాని హాజరు కావాలని కోరుతూ లింగాల సుధీర్‌రెడ్డి-రాధిక దంపతులు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని ఆహ్వానించారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లో కిషన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందించారు. ఇందుకు కిషన్‌రెడ్డి సానుకూలంగా స్పందించి వేడుకకు హాజరవుతానని తెలిపినట్లు లింగాల సుధీర్‌రెడ్డి తెలిపారు. వచ్చేనెల 1 నుంచి జరిగే శ్రీలక్ష్మి గోదాసమేత శ్రీవేంకటేశ్వరస్వామి వారినూతన దేవాలయ విమాన గోపుర ధ్వజశిఖర ప్రతిష్ఠ మహోత్సవ శుభ ఆహ్వాన కార్యక్రమానికి శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామనుజ జీయర్‌స్వామి,శ్రీమాన్ ముడుంబై లక్ష్మీనారాయణ ఆచార్యులు, శ్రీమాన్ ఉత్పల కృష్ణచైతన్యచార్యులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

'కుష్టు రహిత సమాజాన్ని నిర్మిద్దాం'

తొర్రూరు/తొర్రూరు రూరల్, మార్చి 23 : కుష్టువ్యాధి రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తొర్రూరు డివిజన్ డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వనాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ఈనెల 11 నుంచి ప్రారంభించిన సర్వే ముగియడంతో వివిధగ్రామాల్లోని ఆరోగ్య సిబ్బందికి తగు సూచనలు చేశారు. గత 13 రోజులుగా తొర్రూరు డివిజన్ పరిధిలోని 5పీహెచ్‌సీలలో 268 టీమ్‌లు 73వేల గృహాలను సందర్శించి సుమారు 2లక్షల మందిని పరీక్షించగా 646 అనుమానిత కేసులను గుర్తించారన్నారు. వారందరు ప్రారంభ దశలో ఉన్నారని, ప్రభుత్వం ఉచితంగా అందించే చికిత్స తీసుకుంటే సరిపోతుందన్నారు. వ్యాధి ముదిరిన రెండుకేసులను గుర్తించి ఎండీటీ డ్రగ్ అందించామన్నారు. ప్రజలు వ్యాధిపై భయభ్రాంతులకు గురి కావొద్దని, చికిత్సతో నయం అవుతుందన్నారు. ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో వైద్యపరీక్షలు ఉచితంగా నిర్వహిస్తుందని, టీ-హబ్ ద్వారా ఫలితాలను మొబైల్‌కు అందిస్తారని, ప్రజలు సేవలను పొందాలన్నారు. సీహెచ్‌వో విజయ్‌కుమార్, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ కృష్ణ, వైద్య సిబ్బంది ఉన్నారు.